Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 99 విశాఖపట్నం, 24 జనవరి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఫిబ్రవరి 1 న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి



ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో తన మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మోదీ ప్రభుత్వానికి ఇది చివరి బడ్జెట్ కావడంతో అన్ని వర్గాల వారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా లోటు బడ్జెట్‌ను తీర్చాలని కేంద్రం భావిస్తోంది. అలాగే పన్ను చెల్లింపుదారులు కూడా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.ఈ బడ్జెట్‌లో పన్ను చెల్లింపుదారులకు ఏదైనా ఉపశమనం కల్పించనున్నారా? లేదా అనేది చర్చ కొనసాగుతోంది.

లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇది పూర్తి బడ్జెట్ కానప్పటికీ ఈసారి ఆర్థిక లోటును భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. లోటును 5.3 శాతానికి తగ్గించడమే సీతారామన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిపుణులు చెబుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మోదీ ప్రభుత్వం ద్రవ్యలోటును 5.9 శాతానికి తగ్గించగలదని అంచనా.

లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఖర్చును తగ్గించుకోలేమని ఓ బ్రోకరేజీ సంస్థ పేర్కొంది. బదులుగా,

(మిగతా 2లో)

## సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి పౌరుడూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని డీసీపీ కె. శ్రీనివాసరావు పేర్కొన్నారు. చిన్నచిన్న చదువులు చదివిన వారే ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వారిని ఎదుర్కోవటంలో ఉన్నత చదువులు చదివిన వారు విఫల మవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మోసాల్లో ఎక్కువ శాతం ఇలాంటి కేసులే ఎదురయ్యా యని గుర్తు చేశారు. సాంకేతిక పరికరాలను ఉపయోగించే క్రమంలో మెళకువలు తెలుసుకోవాలని, అను



క్షణం అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. సైబర్ నేరాలు, వాటిని అరికట్టే విధానాలపై విస్తృత అవగాహన కల్పిం చే నిమిత్తం ఏపీ సీఐడీ విభాగంలో ఏయూలోని వైవీఎస్ మూర్తి ఆడి టోరియంలో

(మిగతా 2లో)

## గంటా శ్రీనివాస్ రాజీనామాను ఆమోదించిన స్పీకర్ ..!



టీడీపీకి ఎన్నికల వేళ ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం షాకిచ్చారు. గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం నేపథ్యంలో తన పదవికి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ సమర్పించిన రాజీనామాను ఇవాళ ఆమోదించారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో గంటా శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యేగా మారిపోయారు. గంటా రాజీనామా సమర్పించి దాదాపు ఏడాది కావస్తుండగా.. ఇప్పుడు హఠాత్తుగా ఆయన రాజీనామాను స్పీకర్ ఆమోదించడం విశేషం.

విశాఖ ఉత్తరం సీటు నుంచి 2019లో టీడీపీ తరపున ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికైన గంటా శ్రీనివాసరావు.. ఆ తర్వాత పార్టీకి అంటీ ముట్టనట్టుగా

(మిగతా 2లో)

## ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో ఈనెల 26 ,27 తేదీలలో రిపబ్లిక్ డే ఉత్సవ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టతో దేశం అంతా పులకించింది. దేశాన్ని అభి వృద్ధి చేయాలని సంకల్పంతో ప్రధాని మోదీ ముందుకు వెళ్తున్నారు. ఈ ఏడాది 75 వ రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోనున్నాం. బీచ్ రోడ్డు మహత్తర కార్యక్రమానికి వేదిక కానుంది. ఈ ఏడాది బీచ్ రోడ్ లో రిపబ్లిక్ డే ఉత్సవ్ ను ఘనంగా నిర్వహిస్తున్నాము. రిపబ్లిక్ డే ఉత్సవ్ లో భాగంగా బీచ్ రోడ్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.



గణతంత్ర దినోత్సవం ఈనెల 26 తేదీన ఉదయం బీచ్ రోడ్డు లో ఫ్రీడమ్ కలర్స్ వాక్ నిర్వహిం చబోతున్నాము. జాతీయ భావాన్ని నింపాలనే ఉద్దేశంతో ఫ్రీడమ్ కలర్ వాక్ నిర్వహిస్తున్నాము. మధ్యాహ్నం 3 గంటలు నుంచి 6 గంటలు వరకు దేశభక్తితో కూడుకున్న ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నాము. 26,27 తేదీలలో సాయంత్రం మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసాము.

సెలబ్రిటీలు, కళాకారులు మ్యూజికల్ నైట్‌లో పాల్గొని ప్రదర్శనలు

(మిగతా 2లో)

## భాజపా చేతిలో కీలుబొమ్మలా జగన్ ప్రభుత్వం: షర్మిల



ఇచ్ఛాపురం: ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్వహించిన 'ప్రజా ప్రస్థానం' పాదయాత్ర నుంచి పుట్టినవేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రజల కష్టాలను ఆయన చూశారని చెప్పారు. వైఎస్ఆర్ పోరాటానికి కొనసాగింపుగా పేదల పక్షాన నిలబడేందుకే తాను వచ్చానన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఇచ్ఛా పురంలో 'ప్రజా ప్రస్థానం' విజయస్థూపాన్ని ఆమె సందర్శించి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

**ఆ విమర్శల్లో నిజాలు లేవు..**

"వైఎస్ఆర్ పాదయాత్ర ఇచ్ఛాపురంలోనే ముగిసింది. ప్రజల కష్టాలను చూసి ఆయన ఒక్క అవకాశం అడిగారు. సీఎం అయ్యాక 46 లక్షల మందికి పక్కా ఇళ్లు కట్టించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల మేలు కోసం ఇదే ఇచ్ఛాపురం నుంచి నా ప్రస్థానం మొదలైంది. దీన్ని ప్రజలు ఆశీర్వ దించాలి. కాంగ్రెస్ పార్టీ తరఫున పథకాలన్నీ వైఎస్ఆర్ అమలు చేశారు. వైఎస్ఆర్‌కి కాంగ్రెస్ ఎంత బలమో.. ఆయనకీ కాంగ్రెస్ అంతే బలం. రాజశేఖర్‌రెడ్డిని అవమానించిన పార్టీ అని కొందరు విమర్శలు చేస్తున్నారు. ఆ విమర్శల్లో నిజాలు లేవు. వైఎస్ఆర్ అంటే ఇప్పటికీ పార్టీ అధిష్ఠానానికి అభిమానం ఉంది. ఆ విషయాన్ని స్వయం గా సోనియా గాంధీయే నాకు చెప్పారు. రాజీవ్ గాంధీ చనిపోయాక కూడా ఎఫ్ఐఆర్‌లో ఆయన

(మిగతా 2లో)

## రూ 11.49 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె రెండవ జోన్ 11, 12 వార్డుల పరిధిలోని ఆరిలోవ పెద గదిలి, సూర్యతేజ నగర్ లోనీ బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో సుమారు 11.49 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, నగరంలో సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్య క్రమములు వైయస్సార్ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యం లో విశాఖ నగరం అన్ని రంగాలలో అభివృద్ధి పథం లో ఉందని తెలి పారు. మంగళవారం 11, 12 వార్డులలో పరిధిలో పెదగదిలి బి.ఆర్.టి.ఎస్ రోడ్డు జంక్షన్ వద్ద సుమారు 3.45 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణా నికి, అంబేద్కర్ విగ్రహం నుండి పెదగదిలి జంక్షన్ వరకు సుమారు 3.76 కోట్ల రూపాయి లతో కాలువలు, ఫుట్ పాత్ లు నిర్మాణానికి, అంబేద్కర్ విగ్రహం నుండి పెదగదిలి బి.ఆర్.టి.ఎస్ రోడ్డు లో సుమారు 1.75 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు, సెంట్రల్ మీడియన్, వీధిదీపాలు నిర్మాణానికి, సూర్య తేజ నగర్ బ్రిడ్జి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 2.53 కోట్ల రూపాయలతో సెంటర్ మీడియన్, డ్రైనేజీ ఫుట్ పాత్ లు, బిటి రోడ్డు, క్రాస్ కల్వర్టు, వీధి దీపాలు మొదలైనవి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగినదన్నారు. సంబంధిత పనులు వెంటనే మొదలుపెట్టి నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో విశాఖ అభివృద్ధితో పాటు రెండవ జోన్ పరిధిలో ఆరిలోవ ప్రాంతాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చెయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణి, వైయస్సార్సీపి నాయకులు గొలగాని శ్రీనివాసరావు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వకపోవడం విడ్డూరం : ఎలాన్ మస్క్



ఐక్యరాజ్యసమితి భద్రతా మం డలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారతదేశం చేస్తున్న వాదనకు ఇప్పుడు ప్రపంచంలోని అత్యంత ధనవంతుడు, బిలియనీర్ ఎలోన్ మస్క్ మద్దతు పలికారు. ప్రపంచం లోనే అత్యధిక జనాభా కలిగిన దేశమని, ఐక్యరాజ్యసమితిలో శాశ్వ త సభ్యత్వం ఇవ్వకపోవడం విడ్డూ రంగా ఉందని టెస్లా, స్పేస్ ఎక్స్ కంపెనీ యజమాని మస్క్ అన్నారు. వాస్తవానికి, ఆఫ్రికాకు ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వా లనే డిమాండ్‌పై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ చేసిన ట్వీట్‌కు సమాధానమిస్తూ ఎలోన్ మస్క్ ఈ ప్రకటన చేశారు. ఐక్యరాజ్యసమితి సంస్థల్లో సమీక్ష అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఎలోన్ మస్క్ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ, 'ఐక్య రాజ్య సమితి సంస్థలను సమీక్షిం చాల్సిన అవసరం ఉంది. ఎక్కువ అధికారం దేశాలు దానిని వదులు కోవడానికి ఇష్టపడరు. భూమిపై అత్యధిక జనాభా ఉన్నప్పటికీ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వకపోవడం విడ్డూరం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో ఆఫ్రికాకు కూడా సమిష్టిగా స్థానం కల్పించాలి'. అంటూ రాసుకొచ్చారు. అంతకుముందు, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ట్వీట్ చేస్తూ, 'భద్రతా మండలిలో ఆఫ్రికాకు ఒక్క శాశ్వత సభ్యుడు కూడా లేరని ఎలా అంగీకరిస్తాము?' అంటూ పేర్కొన్నారు.

ఆంటోనియో గుటెర్రెస్ ట్వీట్ చేస్తూ.. 'ఐక్యరాజ్య సమితిలో 80 ఏళ్ల క్రితం ప్రపంచాన్ని కాకుండా నేటి ప్రపంచాన్ని ప్రతిబింబించాలి. సెప్టెంబరులో జరిగే శిఖరాగ్ర సమావేశం ప్రపంచ పాలనపై పునరా లోచించడానికి, పునరుద్ధరించడానికి ఒక అవకాశం. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి సంబంధించి ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రకటన చేసిన తరుణంలో ఎలోన్ మస్క్ నుంచి ఈ మద్దతు లభించింది. 'ప్రపంచం ఏదీ తేలికగా ఇవ్వదు, కొన్నిసార్లు అది కూడా తీసుకోవలసి ఉంటుంది' అని జైశంకర్ ఇది వరకు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇదిలావుంటే, ఐక్యరాజ్యసమితిలో భారత్ వాదనకు చైనా అతిపెద్ద అడ్డంకిగా మిగిలిపోయింది. భారత్ కు శాశ్వత సభ్యత్వం లభిస్తే ఆసియాలో

(మిగతా 2లో)

## ఏపీలో ఏప్రిల్‌లో ఎన్నికలు !

ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం.. అధికారుల మార్పులు, ఓటర్ల జాబితా సవరణ, ఇతర అంశాలపై అధికారులతో పలు సమీక్షలు నిర్వహించింది. రాజకీయపార్టీల అభిప్రాయాలను కూడా తెలుసుకుంది. మిగతా రాష్ట్రలతో పోలిస్తే ఏపీలో జమిలి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఉండటంతో ఈసీ కాస్త ఎక్కువగా ఫోకస్ పెడుతోంది. ఇందులో భాగంగా ఈసారి రాష్ట్రంలో ఎన్నికలు జరిగేతేదీని సూత్రప్రాయంగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు (అసెంబ్లీ మరియు పార్లమెంట్) పోలింగ్ తేదీగా ఏప్రిల్ 16ను డేట్ ఆఫ్ రిఫరెన్స్ గా తీసుకోవాలని అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం నోట్ పంపింది. ఇందులో లోక్ సభతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు చేస్తున్న కసరత్తులో భాగంగా ఈ తేదీని రిఫరెన్స్ గా పెట్టుకుని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఈసీ సూచించింది. దీంతో ఇప్పుడు అధికారులు ఏప్రిల్ 16వ తేదీని టార్గెట్ గా పెట్టుకుని పనిచేయనున్నారు.

ఏప్రిల్ 16వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ప్రారంభించేందుకు ఈసీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా తొలి విడతలోనే ఏపీలో ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తోంది. అందుకే ఏప్రిల్ 16వ తేదీని హద్దుగా పెట్టుకుని పని చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఫిబ్రవరి చివర్లో లేదా మార్చి మొదటి వారంలో షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

ఇక ఈ సర్క్యులర్ చూసిన చాలా మంది మీడియా ప్రతినిధులు ఎన్నికల తేదీ గురించి ఆరా తీయడంతో ఢిల్లీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక క్లారిటీ ఇచ్చింది.ఈ తేదీని కేవలం రిఫరెన్స్‌గా తీసుకుని ఎన్నికల కార్యక్రమాలను

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

**బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థిక మంత్రి**

దవ్యలోటును తగ్గించడానికి ఆర్థిక వృద్ధిదిశపై దృష్టి పెట్టాలి. ఒకవైపు డిజిటలైజేషన్‌ను పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధి పటిష్టం అవుతుందని, మరోవైపు వృథా ఖర్చులను తగ్గించడంపై కూడా కేంద్రం దృష్టి సారిస్తుందని సంస్థ పేర్కొంది. 2025-26 నాటికి ద్రవ్యలోటును జిడిపిలో 4.5 శాతానికి తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

లోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వం మూలధన వ్యయాన్ని కొనసాగించవచ్చని నిపుణులు కూడా చెబుతున్నారు. ఆ అవకాశం అలాగే ఉంది. మోడీ ప్రభుత్వం కూడా పెట్టుబడులు వేగంగా జరగాలని నొక్కి చెప్పవచ్చు. అలాంటప్పుడు ఒకవైపు ఉత్పాదకత పెరుగుతుంది. మరోవైపు ఎగుమతులు కూడా వేగవంతం అవుతాయి. ఉపాధి పెరుగుతుంది. ఫలితంగా ఆ లోటును తీర్చే సౌకర్యాలు ఉంటాయని భావిస్తున్నారు.

## గంటా శ్రీనివాస్ రాజీనామా ఆమోదం- స్పీకర్ నోటిఫికేషన్...!

ఉండిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన వైసీపీలోకి ఫిరాయిస్తున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే మూడేళ్ల తర్వాత తిరిగి యాక్టివ్ అయిన గంటా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమంలోకి దూకారు. అప్పటి నుంచి పలు నిరసనల్లో పాల్గొంటున్న గంటా శ్రీనివాస్.. ఇదే క్రమంలో వైసీపీ ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి పెంచేందుకు రాజీనామా అస్త్రం ప్రయోగించారు.

విశాఖ స్టీల్ ఉద్యమంలో పాల్గొంటున్న సమయంలోనే గంటా శ్రీనివాస్ తన రాజీనామాను స్పీకర్ ఫార్మాట్ లో సమర్పించారు. అయితే అది వెంటనే ఆమోదం పొందకపోవడంతో ఆ తర్వాత స్పీకర్ తమ్మినేని సీతారాంను వ్యక్తిగతంగా కలిసి రాజీనామా ఆమోదించాలని కోరారు. అయినా ఆయన స్పందించలేదు. కానీ చివరికి ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో గంటా రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. దీంతో ఈ వ్యవహారం వెనుక మరేదైనా కారణం ఉందా అన్నది తేలాల్సి ఉంది.

ప్రస్తుతం టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న గంటా శ్రీనివాస్ ఈసారి విశాఖ తూర్పు నుంచి కాకుండా నెల్లిమర్ల లేదా మరో సీటుకు మారేందుకు కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఎలక్షనీరింగ్ విషయంలో పక్కా లెక్కలతో ఉండే గంటా శ్రీనివాస్.. టీడీపీ అధికారంలో ఉండగా మంత్రిగా కూడా పనిచేశారు. గతంలో ప్రజారాజ్యం తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన గంటాకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మంత్రిగా అవకాశం వచ్చింది.

## సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలి రోజు మంగళవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సెంచూరియన్ యూనివర్శిటీ ఛాన్సలర్, సీఐడీ విభాగం అదనపు ఎస్పీ రవివర్మ, ఇతర అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆరు జిల్లాల నుంచి హాజరైన పోలీసు, బ్యాంకు, ఇతర విభాగాల అధికారులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేరాలను అరికట్టేందుకు పోలీసులు ఎంత అప్రమత్తంగా ఉంటారో.. సామాన్య పౌరులు కూడా అంతే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మారుతున్న సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించుకోవాలని చెప్పారు. ఇంటర్నెట్, మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, ఓటీపీలు, మోసపూరిత లింకులు, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ ఆర్థిక వ్యవహారాలు నిర్వహించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, తరచూ పాస్ వర్డులు మార్చుకోవాలని చెప్పారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం ఉంచకపోవటం ఉత్తమని పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగుల జోలికి పోరాదని హితవు పలికారు. ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం)పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని, సైబర్ క్రైం విభాగంలో రిపోర్టు చేయాలని చెప్పారు.

రోజురోజుకూ పెరుగుతున్న కొత్తతరం మోసాల వల్ల సమాజంలో అశాంతి నెలకొందని, ప్రతి ఒక్కరూ సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, సెంచూరియన్ యూనివర్శిటీ ఛాన్సలర్ జీఎస్ఎన్ రాజు, అనకాపల్లి ఎస్పీ మురళీకృష్ణలు సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసు చాలా కీలకమైన పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. మరింత లోతైన అవగాహన పెంచుకోవడానికి, నేరాలను అరికట్టడానికి ఇలాంటి సదస్సులు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

ఏపీ డీజీపీ, ఏపీ సీఐడీ ఏడీజీ ఆదేశాల మేరకు విశాఖపట్నం సీఐడీ ఆర్వో పరిధిలోని ఆరు జిల్లాల్లో పని చేస్తున్న పోలీసు, బ్యాంకు అధికారులకు, సిబ్బందికి రెండు రోజుల పాటు శిక్షణ సదస్సులు నిర్వహిస్తున్నామని సీఐడీ విభాగం అదనపు ఎస్పీ రవివర్మ తెలిపారు. సదస్సులో భాగంగా సైబర్ నేరాలపై రూపొందించిన బ్రోచర్ను ఆవిష్కరించారు.

సదస్సులో వివిధ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, విశాఖపట్టణం సీఐడీ ఆర్వో పరిధిలోని అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో ఈనెల 26 ,27 తేదీలలో రిపబ్లిక్ డే ఉత్సవ్

ఇవ్వనున్నారు. విశాఖ వాసులకు అభివృద్ధితోపాటు ఆనందాన్ని పంచాలనే సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నాము. విశాఖ వాసులు పెద్ద ఎత్తున రిపబ్లిక్ డే ఉత్సవ్ లో పాల్గొనాలి. రాజకీయాలకు అతీతంగా రిపబ్లిక్ డే ఉత్సవ్ నిర్వహిస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ మీడియా వరకే పరిమితం.

కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలపై స్పందించి వారిని హైలెట్ చేయవలసిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఉత్తుత్తి వాగ్దానాలకు గత ఎన్నికలలో ఉత్తుత్తి ఓట్లే పడ్డాయి. ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరు. ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లిపోయాయి. దేశానికి మోదీ నాయకత్వం అవసరం. ఆంధ్రప్రదేశ్ లో బిజెపిని ఆదరిస్తారని మాకు నమ్మకం ఉంది.

## భాజపా చేతిలో కీలుబొమ్మలా జగన్ ప్రభుత్వం: షర్మిల

పేరు పెట్టారు. అది తెలియక చేసిన తప్పు కానీ.. తెలిసి చేసింది కాదు.

**'హోదా' తెస్తా అనే మాటలు ఇప్పుడు ఎక్కడికి పోయాయి?**

జీవించినంత కాలం భాజపాకు వైఎస్ఆర్ వ్యతిరేకి. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది. భాజపాకు ఇక్కడి పార్టీలు తొత్తులుగా మారాయి. ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా ప్రభుత్వం వాళ్ల చేతుల్లో ఉంది. భాజపాకు కీలుబొమ్మలా జగన్ ప్రభుత్వం మారింది. రాష్ట్రాన్ని ఆ పార్టీ మోసం చేసింది. ఒక్క రోజు కూడా జగన్ ప్రత్యేక హోదా గురించి అడగలేదు. 25 మంది ఎంపీలను ఇస్తే 'హోదా' తెస్తా అనే మాటలు ఇప్పుడు ఎక్కడికి పోయాయి? రాహుల్‌గాంధీ మొదటి సంతకం ప్రత్యేకహోదాపైనే పెడతానని చెప్పారు. రాష్ట్రం గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్. వైఎస్ఆర్ ఆశయాలను అందరం బతికిద్దాం" అని షర్మిల అన్నారు.

**షర్మిలను కలిసిన బెంతొరియా ప్రతినిధులు**

తమను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ బెంతొరియా ప్రతినిధులు షర్మిలకు వినతిపత్రం అందజేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు మెళియాపుట్టిలో తమ సామాజిక వర్గం ఉందని తెలిపారు. కులం పరంగా ఎలాంటి గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు, ఉద్యోగాలకు అర్హత పొందేలా సమగ్ర ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారని.. వైకాపా ప్రభుత్వం గత ఏడాది జనవరి 30 నుంచి వాటిని నిలిపివేసిందని షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పునరుద్ధరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వకపోవడం విడ్డూరం : ఎలాన్ మస్క్

తమ ప్రభావం తగ్గుతుందని చైనా భయపడుతోంది. ప్రపంచంలోని ఈ అత్యంత ప్రభావవంతమైన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి నుండి భారతదేశాన్ని దూరంగా ఉంచడానికి ఇది అన్ని రకాల ఎత్తుగడలు వేయడానికి కారణం ఇదే. ఇది మాత్రమే కాదు, చైనా తన బంటు పాకిస్థాన్ ద్వారా భారత్‌పై ప్రచారాన్ని నడుపుతోంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణల డిమాండ్ చాలా ఏళ్ల నుంచి నెరవేర్చకపోవడానికి ఇదే కారణం. భారత్‌ను పాకిస్థాన్ వ్యతిరేకిస్తుండగా, జపాన్, జర్మనీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి.

## ఏపీలో ఎన్నికలు !

ప్లాన్ చేసుకోవాలని మాత్రమే సూచించినట్లు పేర్కొంది. అయితే సర్క్యులర్‌లో ఉన్నట్లుగా ఏప్రిల్ 16 ఎన్నికల తేదీ కాదని స్పష్టం చేస్తూ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

గతంలో ఏపీలో పర్యటించిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఈసీని ఎన్నికల తేదీపై ఆరా తీశాయి. దీంతో ఎన్నికల సంసిద్ధత కోసం ఏప్రిల్ 16ను టార్గెట్ గా పెట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం సంకేతాలు ఇచ్చింది. ఇప్పుడు అధికారులకు జారీ చేసిన నోట్ లోనూ అదే విషయం పేర్కొనడంతో దాదాపుగా ఇదే ఏపీలో ఎన్నికల తేదీ కావచ్చని తెలుస్తోంది.

**బుధవారం 24-01-2024**
**శోభకృత్ నామ సంవత్సరము**
**ఉత్తరాయణం , హేమంత ఋతువు**
**పుష్య మాసం**

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : శు. చతుర్దశి రా. 09.28 |
| నక్షత్రం | : పునర్వసు పూర్తి |

వర్జ్యం : రా. 07.58 ల 09.39

## సీసీ రోడ్డు ప్రారంభించిన మంత్రి అమర్, ఎంపీ సత్యవతి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని శంకరంలో ఉన్న ప్రముఖ బౌద్ధారం బొజ్జన్న కొండ వద్ద నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ , పార్లమెంట్ సభ్యురాలు బిశెట్టి సత్యవతమ్మ ప్రారంభించారు. అలాగే. గుండాల జంక్షన్లో సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ , రాష్ట్ర వాటర్ఇన్ ల్యాండ్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు , డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ముఖ్య నాయకులను కలిసిన భరత్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త మలసాల భరత్ పట్టణంలోని గవరపాలెం కు చెందిన వైకాపాము ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళలు ఘనంగా స్వాగతం పలికి మంగళహారతి పెట్టారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వేగి త్రినాథ, బొడ్డేడ శివ, కేఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# నాలుగు విడతల్లో రూ.1200 కోట్ల మేర స్వయం సహాయక సంఘాల మహిళలకు లబ్ధి




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్ ఆసరా పథకం కింద ఇప్పటివరకు నాలుగు విడతల్లో దాదాపుగా రూ.1200 కోట్ల మేర స్వయం సహాయక సంఘాల మహిళలకు లబ్ధి చేకూరినట్లు జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా పేర్కొన్నారు.

2019, ఏప్రిల్ 11 నాటికి పొదుపు సంఘాల బ్యాంకు రుణాల మొత్తం సొమ్మును నాలుగు విడతల్లో అందించే వైఎస్సార్ ఆసరా నాల్గో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా, ఉరవకొండలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్గా కాకినాడ కలెక్టరేట్ నుంచి శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి..అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యక్రమానికి హాజరైన స్వయం సహాయక సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్ ను అందించారు.

**నాల్గో విడతలో 37,525 గ్రూపులకు రూ. 300.47 కోట్ల లబ్ధి**

వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళా సాధికారత మరింత మెరుగుపడుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని ఆమె తెలిపారు. వైఎస్సార్ ఆసరా పథకం నాల్గవ విడత కింద కాకినాడ జిల్లాలో 367071 పొదుపు సంఘాల మహిళలకు రూ.300.47కోట్ల మేర లబ్ధి జరుగుతోందన్నారు. వచ్చే రెండు వారాల్లో ఈ ఆసరా సొమ్మును మండలాల వారీగా స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆయా పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో జమ చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా పొదుపు సంఘాల మహిళలు తమ అప్పు భారాన్ని తగ్గించుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. దీని ద్వారా మహిళలు స్వసక్తితో ఎదిగేందుకు తోడ్పాటు అందించడంతో పాటు తమ వ్యాపారాలను వృద్ధి చేసుకునేందుకు సహాయపడుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు.

కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం కార్యాలయంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ ద్వారంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో లోకేష్ జన్మదిన కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. మహాశక్తి టీం ఆధ్వర్యంలో కూడా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు జరిగాయి. నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో గర్భిణిలకు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణి చేశారు. లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానికరింగ్ రోడ్డులోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రింగ్ రోడ్డు రామాలయంలో లోకేష్ బాబు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు 108కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీల మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో నారా లోకేష్ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు, కోట్ని బాలాజీ, మళ్ళ సురేంద్ర, బొడ్డపు ప్రసాద్, పోలారపు త్రినాథ్,కొణతాల రత్న కుమారి, సూర్య ప్రభా, నారపిన్ని చంద్ర శేఖర్,ఎంపిటిసిలు తోటాడ విజయ్, మధుపాడ నరసింగరావు, కరణం రమణ, గణపతి, కోటి, సూర్య, వెంకట్, సాలపు నాయుడు, మళ్ళ సంతోష్, జగన్, తదితరులకు పాల్గొన్నారు.

# ముస్సోరీలో ఆఫ్రికన్ ప్రాంత సివిల్ సర్వెంట్ల కోసం అడ్వాన్స్డ్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

**విజయవాడ, (పీఐబీ):** నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎన్ సీ జి జి), భారత ప్రభుత్వ అత్యున్నత స్థాయి స్వయంప్రతిపత్త సంస్థ, ఆఫ్రికన్ ప్రాంత సివిల్ సర్వెంట్ల కోసం రెండు వారాల అడ్వాన్స్డ్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను 22-01-2024 మధ్యాహ్నం ప్రారంభించింది. ఎరిట్రియా, కెన్యా, ఇథియోపియా, టాంజానియా, గాంబియా మరియు ఈశ్వతిని అనే ఆరు దేశాల నుండి 36 మంది సీనియర్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

ప్రారంభ సమావేశంలో డీ ఏ పి ఆర్ జి కార్యదర్శి మరియు ఎన్ సీ జి జి డైరెక్టర్ జనరల్ శ్రీ వీ . శ్రీనివాస్ ప్రసంగించారు. వీ. శ్రీనివాస్ తన ప్రసంగంలో, పాల్గొనే దేశాల నుండి మంత్రిత్వ శాఖల సిఫార్సుల ఆధారంగా కార్యక్రమాన్ని శ్రద్ధ గా నిర్వహించడాన్ని హైలైట్ చేశారు. సామర్థ్య నిర్మాణ శిక్షణ ప్రోగ్రామ్ భూమి నిర్వహణ, భూమి పత్రాలు డిజిటలీకరణ, పట్టణ భూమి నిర్వహణ, స్వామిత్వ పథకం, గ్రామీణ ఆస్తి సర్వే కార్యక్రమాలు మరియు భూమి పత్రాలు ఆధునీకరణ కార్యక్రమం, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ, పీ ఎం గతి శక్తి మొదలైనవాటిపై ప్రత్యేక దృష్టి తో ఉపన్యాసాలు వున్నాయి. డిజిటల్ పరివర్తనకు భారతదేశం యొక్క నిబద్ధత, పౌరులను ప్రభుత్వానికి చేరువ చేయడంలో సాంకేతికత పాత్రను వి.శ్రీనివాస్ హైలైట్ చేశారు. భారతదేశం యొక్క "గరిష్ట పాలన, కనిష్ట ప్రభుత్వం" యొక్క విధానం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పౌరులను మరియు ప్రభుత్వాన్ని చేరువగా తీసుకురావడానికి అత్యధిక పౌరుల డిజిటల్ సాధికారత మరియు సంస్థల డిజిటల్ పరివర్తనపై దృష్టి సారించింది. సీ పీ గ్రామ్స్, సచివాలయ సంస్కరణలు మరియు ఇ-సేవలపై దృష్టి సారించి సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించింది. ఇంటిగ్రేటెడ్ సర్వీస్ పోర్టల్స్ ద్వారా సర్వీస్ డెలివరీని మెరుగుపరచడం ద్వారా భారతదేశం లో 16000కు పైగా సేవలను ఇ-సేవలుగా అందించడం ద్వారా మిలియన్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూర్చింది. భారతదేశం యొక్క పురోగతిని,భూ సంస్కరణలు, అవినీతి పై అసహనత మరియు పరిపాలనలో నైతికత ఈ సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రతినిధులకు అందించడానికి ప్రయత్నిస్తుంది.

గాంబియా, భారతదేశం మరియు ఎన్ సీ జి జి మధ్య విజ్ఞాన-భాగస్వామ్య సహకారానికి గాంబియా డిప్యూటీ హై కమీషనర్ మిస్టర్ లామిన్ ఇ సింఘాతే కృతజ్ఞతలు తెలిపారు. నేటి ప్రపంచంలో వృత్తిపరమైన మరియు వ్యక్తిగత ఎదుగుదల కోసం నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు.

ఎన్ సీ జి జి లో కోర్స్ కోఆర్డినేటర్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ ఏ.పి సింగ్ శిక్షణ లో కవర్ చేయబడే విభిన్న అంశాల గురించి వివరిస్తూ రెండు వారాల కార్యక్రమం యొక్క సమగ్ర అవలోకనాన్ని అందించారు. కార్యక్రమంలో పాలనా నమూనాలు, గృహనిర్మాణంలో డిజిటల్ టెక్నాలజీ, సుపరిపాలన కోసం ఆధార్, భూ రికార్డుల ఆధునీకరణ, ప్రభుత్వ సేకరణలో పారదర్శకత, గ్రామీణ ఆస్తి సర్వే కార్యక్రమాలు, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం, సమర్థవంతమైన కార్యాలయ పరిపాలన, వాతావరణ మార్పు విధానాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, వ్యవసాయంపై సెషన్లు ఉంటాయి. భారతదేశ పబ్లిక్ పాలసీ దృక్కోణాలు మరియు భారతదేశం-ఆఫ్రికా సంబంధాలతోపాటు పీ ఎం సంగ్రహాలయ, డీ ఎం ఆర్ సి, ఎయిమ్స్ మరియు తాజ్ మహల్ సందర్శన సంస్థాగత సందర్శనలు ఈ శిక్షణ లో వుంటాయి.

కెపాసిటీ-బిల్డింగ్ ప్రోగ్రామ్ను కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.పీ సింగ్, అసోసియేట్ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ముఖేష్ భండారీ, ప్రోగ్రామ్ అసిస్టెంట్ శ్రీ సంజయ్ దత్ పంత్ మరియు ఎన్ సీ జి జి యొక్క అంకితమైన కెపాసిటీ బిల్డింగ్ టీమ్ పర్యవేక్షిస్తారు.

# చిట్టింపాడులో వైద్య శిబిరం ఏర్పాటు



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఎస్.కోట మండలం చిట్టంపాడులో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు తెలిపారు. జిల్లా మలేరియా నివారణా అధికారి వై.మణి ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్య నిపుణులతో సహా డాక్టర్ శిరీష, డాక్టర్ హారికతో కూడిన వైద్యుల బృందం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. వీరిలో 48 మంది పురుషులు, 52 మంది మహిళలు, ఇద్దరు గర్భిణులు, ముగ్గురు బాలింతలు, 16 మంది చిన్న పిల్లలకు వివిధ రకాల పరిక్షలను నిర్వహించగా, ఒక్కరు మాత్రమే మలేరియా వ్యాధితో బాధపడుతున్నట్లు తేలిందన్నారు. అతనికి మలేరియా చికిత్సను అందించామని, రక్తం తక్కువగా ఉన్న ఇద్దరు గర్భిణులకు ప్రత్యేక చికిత్సను అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే చర్మ వ్యాధితో బాధ పడుతున్న ఐదుగురికి, దగ్గు జలుబుతో బాధ పడుతున్న ఇద్దరు చిన్నారులకు తగిన వైద్య చికిత్సను అందించినట్లు వివరించారు. గ్రామంలో నీటి నమూనాను తీసుకున్నామని, గిరిశిఖర గ్రామమైన మూలబొడ్డవర పంచాయితీ పరిధిలోని 16 గ్రామాల్లో ఐదు బృందాలచేత ఇంటింటి సర్వే నిర్వహించి, అవసరమైన వారిని వైద్య శిబిరానికి తరలించి తగిన పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం వారం రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఇటీవల చోటు చేసుకున్న మరణాలపై, వైద్య కళాశాల నుంచి ఆర్ఆర్టి బృందాన్నిఏర్పాటు కారణాలను అన్వేషించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పదిరోజులపాటు క్షేత్రస్థాయి సిబ్బంది చేత గ్రామాల్లో సర్వే నిర్వహిస్తామని తెలిపారు. మరికొందరు వైద్య నిపుణులతో బుధవారం కూడా గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామానికి చెందిన గిరిజన బాలుడు మరణంపై, మంగళవారం వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆయన వివరణ ఇచ్చారు. ఏస్పిరేషన్ నిమోనియో కారణంగా మరణించిన బాలుడి మృతదేహాన్ని తరలించేందుకు ఎస్.కోట వైద్యాధికారి స్వయంగా, తన సొంత ఖర్చుతో ప్రయివేటు వాహనాన్ని సమకూర్చారని, మృతదేహంతో పాటు బొడ్డవర గ్రామం వరకు వైద్య సిబ్బంది కూడా వెళ్లారని, ఈ విషయంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించ లేదని డిఎంఅండ్హెచ్ఓ స్పష్టం చేశారు.

# ఏపీలో గ్రూప్-1 ఉద్యోగ దరఖాస్తుల గడువు పొడిగింపు

ఏపీలో గ్రూప్-1 ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. తొలుత పేర్కొన్న ప్రకారం గ్రూప్-1 ఉద్యోగ దరఖాస్తుల గడువు జనవరి 21తో ముగిసింది.

అయితే, దరఖాస్తుల గడువును ఏపీపీఎస్సీ నేడు పొడిగించింది. జనవరి 28వ తేదీ అర్ధరాత్రి వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో గ్రూప్-1 ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఏపీపీఎస్సీ తెలిపింది. అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు పొడిగింపు నిర్ణయం తీసుకున్నామని, మరోసారి పొడిగించేది లేదని స్పష్టం చేసింది.

నోటిఫికేషన్ లో పేర్కొన్నట్టే... మార్చి 17న గ్రూప్-1 ప్రిలిమ్స్ జరుగుతుందని వెల్లడించింది. గ్రూప్-1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు https://psc.ap.gov.in వెబ్ పోర్టల్ ను సందర్శించాలని ఏపీపీఎస్సీ సూచించింది.

# కులగణన సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మున్సిపాలిటీలో కుల గణన సర్వే పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ కె.కొండలరావు తెలిపారు.మంగళవారం నాడు ఎ ఎస్ ఆర్ కాలనీలో సచివాల ఉద్యోగులు, వాలంటీర్లు చేస్తున్న కుల గణన సర్వేను రామ్ నగర్ కౌన్సిలర్ పడాల కావ్యతో పాటుగా ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈనెల 19న ప్రారంభమైన సర్వే 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా సర్వర్ మొరాయించడంతో ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తుందని సర్వే సిబ్బంది అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ వీరలక్ష్మి, వాలంటీర్లు బలివాడ రమేష్ ప్రసాద్, శేషు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179



# తీవ్రమైన మెడ నొప్పి కూడా క్యాన్సర్ సంకేతం కావొచ్చు



భరించలేని, నిరంతర మెడ నొప్పి నేడు చాలా మంది బాధపడుతున్న ఆరోగ్య సమస్య. యువకుల నుంచి వృద్ధుల వరకు చాలా మంది మెడనొప్పితో బాధ పడుతున్నారు. మెడ నొప్పి అనేక కారణాల వల్ల వస్తుంది. కారణాన్ని బట్టి మెడ నొప్పి కొన్ని రోజుల నుండి సంవత్సరాల వరకు ఉంటుంది. కండరాల ఒత్తిడి, ఒకేచోట కదలకుండా చేసే పని, ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల మెడ నొప్పి వస్తుంది. అయితే, నెక్ క్యాన్సర్ కూడా నిరంతర మెడ నొప్పికి కారణం కావొచ్చు అంటున్నారు. మెడ నొప్పి, నెక్ క్యాన్సర్ మధ్య సంబంధాన్ని పరిశీలించినట్టయితే మెడ నొప్పి కూడా మెడ క్యాన్సర్ లక్షణం అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఇది చాలా అరుదు. మెడ క్యాన్సర్‌ను 'హెడ్ అండ్ నెక్' క్యాన్సర్ అంటారు. ఈ క్యాన్సర్ మొదట నోరు, నాలుక, గొంతు, పెదవులు, లాలాజల గ్రంథి, ముక్కు, చెవులను ప్రభావితం చేస్తుంది. అందుకే దీన్ని హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ అంటారు.

ప్రభావిత అవయవాన్ని బట్టి లక్షణాలు మారవచ్చు. ధూమపానం, మద్యపానం, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఈ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. గొంతు నొప్పి, దీర్ఘకాలిక గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు. వాయిస్‌లో మార్పులు, ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది కూడా లక్షణాలు. అలాగే, వారాలు గడిచినా మానని నోటిలో పుండ్లు, నోటిలో లేదా మెడలో గడ్డలు, చిగుళ్ళలో రక్తం కారడం, నోరు తెరవడంలో ఇబ్బంది, నాలుక, బుగ్గలు రంగు మారడం, ఊపిరి ఆడకపోవడం, మాట్లాడ లేకపోవడం, తలనొప్పి, వాపు. ముఖం, మెడ వాపు, మెడ నొప్పి, ముక్కుపుడకలు, చెవి నొప్పి మొదలైనవి. మీకు ఈ లక్షణాలు ఏవైనా ఉంటే, మీకు వ్యాధి ఉందని భావించకుండా వైద్యుడిని సంప్రదించాలి.

మొదట, మీ మెడ నొప్పి క్యాన్సర్ కంటే ఇతర సాధారణ కారణాల వల్ల కావచ్చునని అర్థం చేసుకోండి. కంప్యూటర్‌ను ఎక్కువగా ఉపయోగించడం, బరువైన బ్యాగ్‌లు ధరించడం, కండరాల ఒత్తిడి మరియు మానసిక ఒత్తిడి మెడ నొప్పికి కారణమవుతాయి. అయితే, మీరు నిరంతరంగా, ఎడతెగని మెడ నొప్పిని అనుభవిస్తే మాత్రం వెంటనే వైద్యుడిని సంపద్రించటం మంచిది.

# మీరు కూర్చునే భంగిమ తప్పుగా ఉంటే ఈ సమస్యలు వస్తాయ్ జాగ్రత్త



ఈ రోజుల్లో కూర్చుని చేసే ఉద్యోగాలు ఎక్కువయ్యాయి. గంటల తరబడి ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ల ముందే గడిపేస్తున్నారు. పనిపూర్తైతే మొబైల్ ఫోన్ ముందేసుకుని కూర్చుంటున్నారు. అయితే, గంటల కొద్దీ కంప్యూటర్ల ముందు, మొబైళ్ల ముందు కాలం గడిపేస్తే మనం కూర్చునే భంగిమ మీద కూడా ప్రభావం పడుతుందని అంటున్నారు. ఇది, మీ మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. పేలవమైన భంగిమ ఉంటే వెన్నెముక, మెడ ఎముకలపై చెడు ప్రభావం పడుతుందని అంటున్నారు. ఈ రోజు ప్రపంచ వెన్నెముక దినోత్సవం. ప్రతి ఏడాది అక్టోబర్ 16న దీన్ని నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో, మీరు సరైన భంగిమలో కూర్చోకపోతే మీ ఆరోగ్యం ఎలా ఎఫెక్ట్ అవుతుందో ఈ స్టోరీలో చూద్దాం. వీపు కండరాలు, మోకాళ్ల వెనకుండే కండర బంధనాల వంటివన్నీ మనకు తెలియకుండానే శరీర భంగిమను కాపాడు తుండటం. ఒకవైపు ఎముకలు శరీరాన్ని నిటారుగా నిలబెడుతుంటే మరోవైపు కండరాలు, కండర బంధనాలన్నీ వాటికి దన్నుగా నిలుస్తూ గురుత్వాకర్షణ శక్తి ప్రభావాన్ని తట్టుకునేలా సహకరిస్తుంటాయి.

**తప్పు భంగిమలో కూర్చోవడానికి కారణాలు:** ఎక్కువసేపు కూర్చోవడం, సరికాని ఎర్గోనామిక్స్, కండరాల బలహీనత, కాలక్రమేణా ఏర్పడిన స్లౌచింగ్ లేదా హంచింగ్ వంటి అలవాట్లు.

ఆఫీసుల్లో ఎక్కువసేపు కూర్చొని పనిచేయటం కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లలో అదే పనిగా తలదూరుస్తుండటం.

**స్పాండిలైటిస్:** పేలవమైన భంగిమ స్పాండిలైటిస్ సమస్యకు దారితీస్తుంది. మీరు తరచు సరైన భంగిమలో కూర్చోకపోతే వెన్నెముక వాపు వస్తుంది, ఇది దీర్ఘకాలిక వెన్నునొప్పి, దృఢత్వాన్ని కలిగిస్తుందని అంటు న్నారు. మెడ, వెన్ను అదేపనిగా ముందుకు వంగిపోయినట్టయితే శరీర భంగిమ దెబ్బతిని రకరకాల సమస్యలు తలెత్తుతాయి. కటి భాగంలో నొప్పి, వీపు బిగుసుకుపోవటం, వెన్నెముక బలహీనపడటం, నొప్పి వంటి ఇబ్బందులు మొదలవుతాయి.

**మైగ్రేన్ సమస్య తలెత్తుతుంది:** తప్పు భంగిమలో కూర్చుంటే మెడ కండరాలను దెబ్బతీస్తుంది. ఇది టెన్షన్ తలనొప్పి, మైగ్రేన్ తలనొప్పులకు కారణం అవుతుంది. చాలా సందర్భాలలో పుర్రె పునాదిలో నెప్పి వచ్చే అవకాశం ఉంది. కొన్నిసార్లు, ముఖం, నుదిటిపై కూడా నొప్పి రావచ్చు.

**మెడ, వెన్ను నొప్పి:** ఎక్కువసేపు మెడ, వెన్నె ముక వంచి కూర్చుంటే వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. దీని కారణంగా మెడ, వీపు భాగా లలో దీర్ఘకాలిక నొప్పి, అసౌకర్యానికి కారణం అవుతుంది.

**కార్పల్ టన్నెల్ సింద్రోమ్:** పని చేసేప్పుడు మణికట్టు, చేతిని సరిగ్గా ఉంచకపోతే మధ్యస్థ నాడి కుదింపునకు గురవుతుంది. దీని కారణంగా చేతి, మణికట్టులో తిమ్మిరి, నొప్పికి కారణం అవుతుంది.

**టెండినిటిస్:** తప్పు భంగిమలో కూర్చుంటే స్నాయువుల వాస్తాయి. టెండినిటిస్ గాయాలకు దోహదపడుతుంది.

# కొబ్బరిని కూరల్లో వేయడం ఆరోగ్యానికి మంచిదేనా?



సాధారణంగా కొబ్బరి నూనె ఆరోగ్యానికి మంచిది. కేరళ ప్రజలు దీనిని ఎక్కువగా వాడతారు. అయితే, దీనిని వాడడం మంచిది కాదని కొంత మంది భయపడతారు. అందులో నిజం ఉందా లేదా తెలుసుకోండి.

**ఆరోగ్యానికి కొబ్బరి:** కొబ్బరి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తక్కువగా వాడాలి. కొబ్బరి కూరల్లో వేస్తే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. ఇందులో పీచు పదార్థం ఉంటుంది. అది ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్ అందించే లారిక్ యాసిడ్ కూడా ఇందులో ఉంటుంది. కానీ, కొబ్బరిని పాలలా చేసినప్పుడు ఫైబర్ తగ్గుతుంది.

**కొకొనట్ జ్యూస్:** కూల్ కూల్‌గా కొకోనట్ జ్యూస్ తాగేద్దాం.

**ఎలా వాడాలి:** కొబ్బరిని ఫ్రై చేసి తినడం మంచిది కాదు. ఎందుకంటే కొబ్బరిని వేడి చేసినప్పుడు అందులోని సుగంధ పాలీసైక్లిక్ హైడ్రో కార్బన్స్ ఏర్పడతాయి. కొబ్బరిని కాల్చినప్పుడు ఎర్రగా అయి పోతుంది. దీని వల్ల అసిడిటీ, గుండెల్లో మంట, పేగు సమస్యలు వస్తాయి.

**కొబ్బరి తురుము, పాలు:** కొబ్బరి తురుము వేసినా పాలను తక్కువగా వేయడం మంచిది. ఇది శరీరానికి శక్తిని అందించగలదు. ఇందులో మాంగనీస్, సెలీనియంలు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఆరోగ్యకరమైన ఆహారం కూడా. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని పెంచి మంచి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది కాబట్టి, ఇందులోని కొవ్వు వల్ల కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. ఇక కొబ్బరి పాలు, కొబ్బరితో ఫుడ్ చేసి తింటే త్వరగా ఆకలి అవుతుంది. కాబట్టి, దీన్ని తక్కువగా తీసుకోవాలి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు.

**మొత్తంగా:** మొత్తంగా కొబ్బరి ఆరోగ్యానికి మంచిది. అలా అని ఎక్కువగా తినడం, ఫ్రై చేసి తినడం అంత మంచిది కాదు. కొద్ది పరిమాణంలో అది కూడా అలానే తినడం మంచిది. దీనిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

# మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించే ఆహారాలు




గుండె మన శరీరంలో ముఖ్యమైన భాగం. గుండెను జాగ్రత్తగా కాపాడుకుంటేనే మనం జీవించగలం. పేలవమైన జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అనేక పోషకాలు గుండె పని తీరుకు మద్దతు ఇస్తాయి, వాటిలో పొటాషియం ఒకటి. గుండె సక్రమంగా పని చేయడానికి పొటాషియం సహకరిస్తుంది. రక్తం లోని పొటాషియం గుండె వేగాన్ని క్రమబద్ధీకరించడంలో సహాయ పడుతుంది. రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. పొటాషియం కండరాలు, గుండె సంకోచాలను కూడా నియంత్రిస్తుంది. మన శరీరంలో పొటాషియం స్థాయిలు తక్కువైతే బలహీనత, కండరాల తిమ్మిరి, క్రమరహిత హృదయ స్పందన, పేలవమైన జీర్ణక్రియ, తిమ్మిరి వంటి సమస్యలు ఎదురవుతాయి. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ పొటాషియం రిచ్ ఫుడ్స్, సోడియం తక్కువగా ఉండే ఆహారం హైపర్‌టెన్షన్ తగ్గిస్తాయి, గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించే పొటాషియం రిచ్ ఫుడ్స్ ఇవే.


**అరటిపండ్లు:** అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఏడాది పొడవునా అరటిపండ్లు సులభంగా లభిస్తాయి. మామూలు సైజు అరటిపండు ఒకటి తిన్నా రోజుకు అవసరమైన పొటాషియంలో 9% లభించినట్టే. అందుకే అరటిపండ్లు ఎక్కువగా తినేవారికి గుండెజబ్బు ముప్పు 27% తక్కువని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. రోజూ అరటిపండ్లు తింటే విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు మన శరీరానికి అందుతాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి.

**డ్రైడ్ ఆప్రికాట్స్:** డ్రైడ్ ఆప్రికాట్స్ మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. ఎండిన ఆప్రికాట్స్ రోజూ తీసుకుంటే కంటి ఆరోగ్యాన్ని, జీర్ణశక్తిని, చర్మ ఆరోగ్యాన్ని పెంచుతుంది, బరువును తగ్గిస్తుంది. వీటిలో పొటాషియం, ఐరన్, బీటా కెరోటిన్, ఫైబర్‌తో పాటు విటమిన్ సి ఉంటుంది. మీ సాయంత్రం స్నాక్స్‌లో ఎండిన ఆప్రికాట్‌లను తీసుకోండి.

**పాలకూర:** పాలకూరలో పొటాషియం అధికంగా ఉంటుంది. దీంతో పాటు దాదాపు 13 రకాల యాంటీ యాక్సిడెంట్లున్నాయి. ఇవి ఫ్రీరాడికల్స్ నుంచి గుండెను రక్షిస్తాయి. పాలకూరలో ఇందులో విటమిన్ ఎ, బి, సి, కె, జింక్, మెగ్నీషియంతోపాటుగా ఐరన్ శాతం కూడా ఎక్కువే. ఇది రక్తహీనత రాకుండా చూస్తుంది. దీనిని సలాడ్‌లు, స్మూతీస్, కూరల్లో యాడ్ చేసుకోవచ్చు.

**ఆరెంజ్:** కమల పండులో విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. నారింజలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని వాపును తగ్గిస్తాయి. మీరు తరచు ఆరెంజ్, ఆరెంజ్ జ్యూస్ తీసుకోవచ్చు. వేరుశెనగ, బంగాళ దుంప, టమాటా, అవిసె గింజల్లోనూ పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది.

# బియ్యం కడిగిన నీళ్లతో మెరిసే సౌందర్యం



దుమ్ము- ధూళి, కాలుష్యం, మేకప్ కారణంగా చర్మ ఆరోగ్యం మరింత దిగజారిపోతుంది. చర్మ సంరక్షణలో బియ్యం నీళ్ల ప్రభావవంతంగా పనిచేస్తుంది. రైస్ వాటర్ ఫేస్ వాష్ ప్రస్తుత కాలంలో ట్రెండింగ్‌లో ఉంది. బియ్యం కడిగిన నీళ్ళ చర్మానికి సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది.


మార్కెట్లో దొరికే ప్రసిద్ధ బ్రాండ్ల రైస్ వాటర్ ఫేస్ వాష్‌లను కొనుగోలు చేసే బదులు ఇంట్లోనే సహజంగా తయారు చేసుకోవచ్చు. ఇంట్లో రోజూ అన్నం వండేందుకు బియ్యం కడుగుతుంటారు. ఈ నీళ్లలో అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి అనేక మినరల్స్ ఉంటాయి. ఇది చర్మ ముడతలు, ఫైన్ లైన్లను తొలగిస్తుంది. అలాగే చర్మాన్ని బిగుతుగా కూడా చేస్తుంది.

బియ్యం కడిగిన నీళ్ల చర్మాన్ని శుభ్రపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది చర్మంపై పేరుకుపోయిన మేకప్, నూనెలను తొలగిస్తుంది. చర్మం pH స్థాయిని కూడా క్రమబద్ధీకరిస్తుంది.

సీజన్ మారే సమయంలో గాలిలో తేమ క్రమంగా తగ్గుతుంది. ఫలితంగా చర్మం పొడిబారవచ్చు. కానీ బియ్యం నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. పొడి చర్మానికి క్లెన్సర్‌గా బియ్యం కడిగిన నీళ్ల ఉపయోగపడతాయి.

ప్రతి రోజు బియ్యం నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోవచ్చు. చర్మ సంరక్షణలో ఇది ఆరోగ్యకరమైన పద్ధతి. బియ్యం కడిగిన నీళ్ల చర్మంపై సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది. దీనిని ఎలా వినియోగించాలంటే ముందుగా బియ్యాన్ని కడిగి నీళ్లను స్ప్రే బాటిల్ నింపుకోవాలి. బియ్యం కడిగిన నీటిని టోనర్ లాగా ముఖంపై స్ప్రే చేసుకోవాలి. తర్వాత కాటన్‌బాల్‌తో ముఖాన్ని తుడుచుకోవాలి. ఇది చర్మ ఉపరితలంపై పేరుకుపోయిన మురికి, మేకప్, నూనెలను శుభ్రపరుస్తుంది.

# ఆకలి వేయట్లేదా? ఇష్టమైన ఫుడ్ కూడా తినాలనిపిచ్చట్లేదా? మీ లివర్ సమస్యలో ఉన్నట్లే



లివర్ మన శరీరంలో అతిపెద్ద అవయవం, అంతే కాదు కీలకమైనది కూడా. లివర్ మన శరీరంలో 500 పైగా పనులు నిర్వహిస్తుంది. ఇది మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణం కావటానికి సహాయ పడుతుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రొటీన్, కొలెస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. అయితే చాలా మంది దీని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. దీని ఆరోగ్యాన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. లివర్ పనితీరు మందగిస్తే మొదట్లోనే కొన్ని సంకేతాలు చూపిస్తాయి. వీటిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం మంచిది. మీ లివర్ ప్రమాదంలో ఉందని చెప్పే సంకేతాలు ఏమిటో చూద్దాం.

**ఆకలి మందగిస్తుంది:** మీ లివర్ పనితీరు మందగిస్తే ఆకలి తగ్గుతుంది. తినే విధానంలో మార్పులొస్తాయ్, ఇష్టమైన ఆహారాలపైనా విరక్తి పుడుతుంది. జీవక్రియ, జీర్ణక్రియలో లివర్ కీలకపాత్ర పోషిస్తుంది. లివర్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే ఆహారం తినాలనే కోరిక తగ్గుతుంది. మీకూ ఈ లక్షణం ఉంటే వైద్య నిపుణులను సంప్రదించడం మేలు.

**లివర్ సమస్యలు రావడానికి కారణాలు ఇవే:**

**వాంతులు:** లివర్ సమస్యలు ఉంటే వాంతులు, కళ్లు తిరగడం, కండరాల నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. కాలేయం శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. లివర్ సరిగ్గా పనిచేయకపోతే రక్త ప్రవాహంలో విష పదార్థాలు పేరుకుపోతాయ్. దీంతో వికారం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి.

**చర్మంపై బొబ్బలు, మచ్చలు:** పోర్ఫిరియా కుటానియా టార్డా అనే సమస్య ఉంటే సూర్య రశ్మికి గురైనప్పుడు చర్మంపై బొబ్బలు వస్తాయ్. కొన్ని ప్రొటీన్లు (పోర్ఫిరిన్లు) మీ లివర్‌లో ఏర్పడి రక్తం చర్మంలోకి వెళ్లడం వల్ల ఇది సంభవిస్తుంది. ఈ ప్రొటీన్లు మీ చర్మాన్ని చాలా సున్నితంగా చేస్తాయి, ప్రత్యేకించి మీరు ఎండలో ఉన్నప్పుడు. ఈ అదనపు పోర్ఫిరిన్ చర్మంలో పేరుకుపోతుంది, ఇది చర్మాన్ని సున్నితంగా మార్చి బొబ్బలు, మచ్చలు ఏర్పడేలా చేస్తుంది.

**మెడ నల్లబడిందా?** ఫ్యాటీ లివర్, లివర్ పని తీరులో లోపం, శరీరంలో అధిక ఇన్సులిన్ ఉత్పత్తి అవ్వడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఎదురవుతుంది. ఇది అకాంథోసిస్ నైగ్రికన్స్‌కు దారితీస్తుంది. దీని కారణంగా మెడ నల్లబడే అవకాశం ఉంది.

**రక్తం గడ్డకట్టదు:** రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రొటీన్లను ఉత్పత్తి చేయడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. లివర్ పనితీరులో లోపం ఉంటే రక్తం గడ్డకట్టే ప్రొటీన్‌లన్ను ఉత్పత్తి చేసే సామర్థ్యం తగ్గుతుంది. దీని కారణంగా చిన్న గాయాలు కూడా పెద్దగా మారతాయి. అంతేకాకుండా, గాయాల నుంచి ఎక్కువ కాలం రక్తస్రావం జరుగుతుంది.



# చపాతీలు ఇలా తింటే బరువు తగ్గడం తథ్యం

చపాతీని చాలా మంది డైట్‌లో తింటారు. వీటిని అన్నం బదులు ఎక్కువగా తింటారు. డైట్ చేసినప్పుడు మాత్రమే కాదు, షుగర్ ఉన్నప్పుడు కూడా వీటిని తింటారు. అయితే, మనం తయారుచేసే చపాతీలను మరింత హెల్దీగా చేయాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలా చపాతీలను తినాలో కూడా తెలిసి ఉండాలి. పూర్తి వివరాలు తెలుసుకోండి.

**గోధుమ పిండి:** చపాతీలను ఎక్కువగా గోధుమలతో చేస్తారు. అయితే, నేడు చాలా రెడీమేడ్ మిక్స్‌లు వస్తున్నాయి. అలా కాకుండా స్వచ్ఛమైన గోధుమలతో మీరే పిండిని పట్టించి తయారు చేయడం మంచిది. దీని వల్ల మంచి ఫైబర్, పోషకాలను ఉన్న పిండితో చపాతీ చేసుకున్న వారవుతారు.

**కూరలు:** అయితే, చాలా మంది కూడా చపాతీలను డైట్‌లో తింటారు. కూరల విషయానికొస్తే ఎక్కువగా నూనె వాడతారు అలా కాకుండా వీటిని సలాడ్స్‌తో తింటే చాలా మంచిది.

**చికెన్ సలాడ్:** చికెన్ అంటే అందరికీ ఇష్టమే. వీటిని హెల్దీగా చేస్తే మరీ మంచిది కదా. అందుకోసం ముందుగా చికెన్‌లో ఉప్పు, పసుపు, ఎండుమిర్చి వేసి ఉడికించాలి. దీని తర్వాత బోన్స్ తీసి మిక్సీలో వేసి మెత్తగా చేయండి. ఇందులో శనగల మొలకలు, ఉల్లిపాయ తరుగు, క్యారెట్, టమాట, ఉడికించిన మొక్కజొన్నలు, పాలకూర వేసి బాగా కలపాలి. ఇందులో ఉప్పు, ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. కావాలంటే నల్ల మిరియాల పొడి కూడా వేయొచ్చు. దీన్ని చపాతీతో ఎంజాయ్ చేయడమే.

**వంకాయ సలాడ్:** ముందుగా ఇందుగా రెండు వంకాయలని తీసుకని కాల్చండి. టమాటలు, చిన్న ఉల్లిపాయలు కూడా కాల్చండి. అయితే, కాలాక వీటిని పీల్ తీసి వాటిని చిన్న ముక్కలుగా కోయండి. ఇందులో పచ్చి మిర్చి ముక్కలు లేదా కారం వేయండి, రుచికి సరిపడా ఉప్పు, ఉల్లిపాయ తరుగు వేసి బాగా కలపండి. అంతే హెల్దీ సలాడ్ రెడీ అయినట్లే.

**చపాతీలు తింటే బరువు తగ్గడం:** అయితే, ఓ విషయం గుర్తుపెట్టుకోవాలి. చపాతీలు తినడం కూడా అన్నంతో సమానమే. అందుకే ఎక్కువ తినకూడదు. చపాతీల్లో ఫైబర్ ఉంటుంది. కానీ, గ్లైసెమిక్ ఇండెక్స్ గోధుమల్లోనే ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, జాగ్రత్త అవసరం.

# రెవెన్యూ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అనకాపల్లి జిల్లాకు చెందిన రెవెన్యూ అసోసియేషన్ వారి 2024 రెవిన్యూ డైరీని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డిఆర్ఓ బి. దయానిధి, ఎస్ డి సి కే.రమామణి, తాసిల్దార్లు ఎంవి రత్నం, కే.తిరుమల బాబు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు శ్రీనివాసరావు, నరసింహమూర్తి చంద్రశేఖర్, డిటిలు మురళి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడు చిట్టిబాబు బాధ్యత నాది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముంచంగిపుట్టు మండలం కుమడ పంచాయతీ సిర్లిమెట్ట గ్రామానికి చెందిన దివ్యాంగుడైన వంతాల చిట్టిబాబును ఆదుకునే బాధ్యతను తాను తీసుకుంటానని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. చిట్టిబాబు తన సోదరీమణులు అనిత, సంజనలను ప్రభుత్వ పరంగా ఆదుకునేలా అన్ని చర్యలు తీసుకుంటానని ఆమె కుటుంబానికి భరోసా ఇచ్చారు. దివ్యాంగుడైన చిట్టిబాబు తల్లిదండ్రులను కోల్పోయి ఏ ఆధారం లేక అభాగ్యులుగా ఉన్నారన్న విషయం వివిధ పత్రికల్లోనూ, సోషల్ మీడియాలోనూ వచ్చిన కథనాలను తెలుసుకొని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర స్పందించారు. వెంటనే మండల ప్రజా పరిషత్ అధికారి (ఎంపీడీవో) కిరణ్, తహశీల్దార్ నరసమ్మను వెంటబెట్టుకొని కుమడ పంచాయతీ చిర్లిమెట్టలో ఉంటున్న వారి ఇంటికి వెళ్లి చిట్టిబాబుతో మాట్లాడారు. చిట్టిబాబు తల్లిదండ్రులను ఎలా కోల్పోయారు? ప్రస్తుత పరిస్థితి ఏంటి అన్న విషయాలపై ఆరా తీశారు. అయితే చిట్టిబాబు, అనిత, సంజనలకు కనీసం



జనన ధృవీకరణ పత్రం కూడా లేదని అందువల్లనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందలేదని సుభద్ర గుర్తించడం జరిగింది. వెనువెంటనే ప్రత్యేక వాహనంలో ఆ ముగ్గురినీ ముంచంగిపుట్టు మండల కేంద్రానికి తీసుకొచ్చి తహసిల్దార్ కార్యాలయంలో జనన ధృవీకరణ పత్రం అందజేయడం జరిగింది. దీంతో పాటు ఆధార్‌కు సంబంధించి నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ చిట్టిబాబు కుటుంబంలో ఏ ఒక్కరికీ ఆధార్ గాని, జనన ధ్రువీకరణ పత్రాలు గాని ఇప్పటివరకు లేవని, వారికి అవగాహన లేక, వీటిని ఎలా పొందాలో తెలియకపోవడం వల్ల సమస్య ఉత్పన్నమైందని, ఎంపీడీవో, తహసీల్దారుల ఆధ్వర్యంలో జనన ధృవీకరణ పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఆధారకు సంబంధించిన ప్రక్రియను కూడా పూర్తి చేసామని చెప్పారు. 16 రోజుల్లో ఆధార్ వస్తుందని, ఆధార్ వచ్చిన వెంటనే చిట్టి బాబుకి పెన్షన్‌కు దరఖాస్తు చేసి అది వచ్చేలా చూస్తామని చెప్పారు. తర్వాత కుటుంబంలో రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ వంటివి వచ్చేలా చూస్తామన్నారు. దీంతో పాటు పక్కా గృహం నిర్మాణానికి కృషి చేస్తామని, ఈ కుటుంబాన్ని ఆదుకునే విషయంలో ఎక్కడా రాజీ పడే అవకాశం లేకుండా అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చానని చెప్పారు. చిట్టిబాబు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లుగా పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ విషయం తన దృష్టికి రాకపోవడం వల్లనే స్పందించ లేకపోయామని, పత్రికల్లో, సోషల్ మీడియాలో ఈ కుటుంబానికి సంబంధించి కథనాలు వచ్చిన వెంటనే స్పందించడం జరిగిందని తెలిపారు. చిట్టిబాబు తన తల్లిదండ్రులను కోల్పోవడం నిజంగా బాధాకరమని, కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన వ్యక్తి దివ్యాంగుడు అవ్వడం వల్ల అనిత, సంజనలకు కూడా కుటుంబాన్ని నెట్టుకు రావడం పెద్ద భారంగా మారిందని ఆమె అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రతి సహకారాన్ని అందేలా తాను స్వయంగా పర్యవేక్షిస్తానని చెప్పారు.

# కాపుల మద్దతు కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తూర్పు నియోజకవర్గంలో ఉన్న కాపులంతా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి రావాలని, చిన్న వయసు నుండే సమాజంలో మార్పు తీసుకురావాలనే అలోచనతో పెరిగానని, బాగా చదువుకుంటే సమాజానికి ఏదైన చేయచ్చు అనుకునాను, నా చదువు, తెలివితేటలూ సమాజం అభివృద్ధి కోసం ఉపయోగిస్తాను, నా సామాజికవర్గం నాకు అన్ని విధాలా అండగా ఉంటుందని ఆశిస్తునానని, జేడీ ఫౌండేషన్ కన్వీనర్‌గా నేను అందరికి సూపరిచితురాలినని, హనుమంతవాక కొండవాలు ప్రాంత సమస్యల కోసం, నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 11వ వార్డులో అనేక సమస్యలు గుర్తించి పోరాడానని, రాజకీయాలతోనే మార్పు సాధ్యమని దేశానికి స్వాతంత్రం తేవడంలో కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీలో చేరానని ప్రియాంక దండి ఒక ప్రకటనలో తెలిపారు. కాపు సామాజికవర్గంలో ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వంలో, వ్యవస్థలలో కీలకపదవులలో పని చేస్తున్నారని, రాజ్యాధికారం కూడా సాధించి మన సామాజిక వర్గం నుండి రాష్ట్రాభివృధిలో కీలకపాత్ర పోషిద్దామని, కాపు సామాజిక వర్గానికి సమాజంలో గౌరవం పెంచుతానని, నియోజకవర్గంలో ఉన్న అన్ని సామజికవర్గాలను గౌరవిస్తూ, అందరిని కలుపుకొని వెళ్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆమె అన్నారు. చట్టసభలో ప్రజా సమస్యల పై నా వాణి గట్టిగా వినిపిస్తానని, నాకు అండగా ఉండాలని కోరుతూ ప్రియాంక ఒక ప్రకటన విడుదల చేసారు.

# బీజేపీ రాజకీయ లబ్ది కోసమే అయోధ్య వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అయోధ్యను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సబబు కాదు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం డాబా గార్డెన్స్‌లో గల వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో పేదరికం, ధరల పెంపు, నిరుద్యోగం వంటి సమస్యలు విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో బీజేపీ అయోధ్యను ఉపయోగించుకుని రాజకీయాలు చేస్తుంది అని మండి పడ్డారు.

ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. బ్లాక్ మనీ నుంచి ప్రతి కుటుంబానికి 15లక్షలు ఇస్తామన్నరు, 15 రూపాయలు కూడా ఇవ్వలేదు.

రాహుల్ గాంధీ పాద యాత్రను అస్సాంలో అడ్డుకోవడం దురదృష్ట కరం. రాష్ట్రంలో అంగన్ వాడి సిబ్బంది పై దమన కాండ అమానుషం. ఏపి రాజకీయాల్లో ఒక్కసారిగా పెను మార్పులు వచ్చాయి.

పేద ప్రజల్లో పరివర్తన కనిపిస్తుంది. ప్రజలకు నవ రత్నాలు కూడు గూడు ఇవ్వడం లేదు. ఏపిలో అభివృద్ధి ఆగిపోయింది.

గత పదేళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పక్కా ఇళ్ళు ఇవ్వలేదు, బిటెక్ చదివిన యువకులు మద్యం దుకాణాల్లో పని చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం లేదు అని విమర్శించారు. ఏ.పి.లో అంటరాని తనం ఇంకా మాసిపోలేదు.

రాష్ట్రంలో క్రైస్తవులు పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జాతీయ పార్టీ కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గు చూపడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దేశంలో జీఎస్‌టి బాదుడు ఎక్కువైంది. దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుంది అన్నారు.

కాపులు రిజర్వేషన్లు, రాజ్యాధికారం కావాలి అంటే కాంగ్రెస్ వైపు రావాలి అని పిలుపు ఇచ్చారు. మెగా స్టార్ చిరంజీవి కాంగ్రెస్ లోనే వున్నారు, ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలి అని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గ్రౌండ్ లో లేరు అని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ స్వంత చెల్లి ని సర్దుబాటు చేసుకోలేక పోయారు అని ఎద్దేవా చేశారు .షర్మిల మీద సోషల్ మీడియాలో అవాస్తవాలు పట్ల అసహనం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏ.పి. లో 130 అసెంబ్లీ స్థానాలు, 20 ఎం.పి. స్థానాలు గెలుస్తాం అని ధీమా వ్యక్తంచేశారు.

షర్మిల రాకతో కాంగ్రెస్ బలం పెరిగింది. ప్రత్యేక హోదా ఫైలు మీద తొలి సంతకం మహిళలకు ఉచిత బస్, రూ.500కే గ్యాస్ సిలిండర్, వంటి హామీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో వుంటుంది అని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్, న్యాయవాది గారా సూర్యారావు పాల్గొన్నారు.

# నీటిలో తేలుతూ కనిపించిన తెల్లటి ఆకారాలు



ఆధార్ కార్డు అనేది భారత పౌరుడికి కీలకమైన గుర్తింపు కార్డుగా మారిపోయింది. ప్రభుత్వ పథకాలు అందాలన్నా, లబ్దిదారులుగా చేరాలన్నా, అత్యవసర ఆరోగ్య చికిత్స కోసమైనా, మరే ఇతర కీలక అవసరాల కోసమైనా ఆధార్ కార్డు తప్పనిసరిగా మారిపోయింది. మారుమూల ప్రాంతాల్లో గిరిజనులకు సైతం గుర్తింపు కార్డులు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అందుకోసం ప్రభుత్వ అధికారులు కూడా శ్రమిస్తున్నారు. పేద గిరిజనులకు ఆధార్ కార్డులు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అంతటి విలువైన ఆధార్ కార్డులు ఇప్పుడు గెడ్డ నీటిలో కొట్టుకుపోతుండడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అల్లూరి జిల్లాలో గిరిజనులకు చేరాల్సిన ఆధార్ కార్డులు గెడ్డలో ప్రత్యక్షమయ్యాయి. స్థానికులు గుర్తించి వాలంటీర్‌కు సమాచారం అందించారు. వాలంటీర్ గుర్తింపు కార్డులు అన్నింటిని తీసుకెళ్లి ఎండలో ఆరబెట్టారు. పేద గిరిజనులకు అందాల్సిన ఆధార్ కార్డులు ఇలా గెడ్డలో దర్శనమివ్వడంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు.

**230 వరకు ఆధార్ కార్డులు, మరికొన్ని**

నూతనంగా ఏర్పడిన అల్లూరి జిల్లా అప్డేట్‌తో జనరేట్ అయిన ఆధార్ కార్డులు గెడ్డ పాలయ్యాయి. ఎవరి నిర్లక్ష్యమో ఏమో కానీ లబ్ధిదారులకు చేరాల్సిన ఆధార్ కార్డులు గెడ్డలో ప్రత్యక్షమయ్యాయి. కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా పేరుతో ఇటీవలే నమోదైన ఆధార్ కార్డులు ఆదివారం హుకుంపేట రాళ్లగెడ్డ వద్ద ప్రత్యక్షమయ్యాయి. గెడ్డ వైపు వెళ్లినవారు వాటిని గుర్తించి అవాక్కయ్యారు. స్థానిక వాలంటీర్ హరికి సమాచారం అందించారు. స్పాట్‌కు చేరుకున్న వాలంటీర్ గెడ్డ మధ్యలో పారబోసినట్టున్న ఆధార్ కార్డులను, కొంతమంది సహాయంతో బయటకు తీశారు. 230 వరకు ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే నీటిలో నానిపోయి చిరిగిపోయే స్థితిలో చాలావరకు ఆధార్ కార్డులు ఉండడంతో వాటిని ఇంటికి తీసుకెళ్ళి ఎండబెట్టాడు. ఒక్కో ఆధార్ కార్డును తెరిచి వాటి వివరాలు చూసారు. కొన్ని హుకుంపేట పంచాయతీకి చెందిన దిగుడు పుట్టు, మరికొన్ని చింతలవీధి గ్రామానికి చెందినవిగా గుర్తించారు. మరికొన్ని ఆధార్ కార్డులు గెడ్డలో కొట్టుకొనిపోగా 230 వరకు మాత్రమే సేకరించగలిగామని, వాటిలో 164 వరకు ఆధార్ కార్డులు హుకుంపేటకు చెందినవి అని అంటున్నాడు హరి. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు అనేది తెలియాల్సి ఉంది.

**విచారణకు ఆదేశించిన కలెక్టర్ - పోస్ట్ మాస్టర్‌కు షోకాజ్ నోటీస్**

లబ్ధిదారులకు చేరాల్సిన ఆధార్ కార్డులు పోస్టల్ ద్వారా అందాల్సి ఉండగా, గెడ్డలో ప్రత్యక్షమవడంపై గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై పెదవి విరుస్తున్నారు. తమ ఆధార్ కార్డులు ఎప్పుడు వస్తాయా అని కొందరు ఎదురుచూస్తుంటే, గెడ్డలో తమ గుర్తింపు కార్డులను చూసి అవాక్కయ్యారు మరికొందరు గిరిజనులు. గెడ్డలో ఆధార్ కార్డులు ప్రత్యక్షం అవ్వడంపై అల్లూరి జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ సీరియస్ అయ్యారు. విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో హుకుంపేట పోస్ట్ మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు తహసీల్దార్ రాజ్యలక్ష్మి. ఆధార్ కార్డులు గెడ్డలో పారబోసిన ఘటనపై పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

# అనకాపల్లి పట్టణంలో అత్యంత వైభవంగా శ్రీ రామ్ శోభ యాత్ర





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సంధర్భంగా పట్టణంలో అత్యంత వైభవంగా శ్రీ రామ్ శోభ యాత్ర జరిగింది. ప్రముఖ శిల్పి కామదేను ప్రసాద్, అన్నమాచార్య వాగ్దేవి వరదాయిని సంస్థ వ్యవస్థాపకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి, ప్రముఖ అర్చకులు రేజేటి చక్రవర్తి, విశ్వహిందూ పరిషత్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ సౌభాయాత్ర అత్యంత ఘనంగా స్థానిక శారదా నది ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమైంది. శోభ యాత్రలో పెద్ద సంఖ్యలో మహిళలు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భగా రామనామ స్మరణతో శోభాయాత్ర మార్మోగింది. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, జనసేన ఇంచార్జి పరుచూరి భాస్కరరావు, టీడీపి నాయకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. వారిని నిర్వాహక కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. పలు దేవాలయాల చైర్మన్లు కొణతాల మురళీకృష్ణ, కర్రి మహాలక్ష్మి నాయుడు, తాతాజీ, పాలకవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు 84వ వార్డు కార్పొరేటర్ మాధంశెట్టి చినతల్లి నీలబాబు, బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర, 83వ డివిజన్ ఇన్‌చార్జ్ బొద్దపు ప్రసాద్, 82వ డివిజన్ పోలరపు త్రినాథ్, వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కె విష్ణుమూర్తి, సూరిశెట్టి రమణ అప్పారావు, డాక్టర్ బొడ్డేడ లక్ష్మి నరసింహం తదితరులు పాల్గొన్నారు. గవరపాలెం కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, సీతారాములు పట్టాభిషేకం రధాన్ని నడుపుతూ ఆకట్టుకోగా, ప్రముఖ వ్యాపారస్తులు కాండ్రేగుల జగన్ కాసాయి కండువా వేసుకొని గుర్రంపై శోభా యాత్రకు అగ్రభాగాన పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అన్నమాచార్య వాగ్గేయ వరధాయిని సభ్యులు వందలాదిగా పాల్గొని చేసిన రామనామ స్మరణ భక్తి గీతాలు శోభయాత్ర తిలకించిన ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీరాముని భారీ విగ్రహం యాత్రలో విశేషంగా ఆకట్టుకుంది శారదా నది నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర సుంకర మెట్ట సత్యనారాయణ స్వామి ఆలయం వరకు కన్నుల పండువగా సాగింది.

# భారతదేశ అణుశాస్త్ర పితామహుడు'- హెూమి జహంగీర్ బాబా వర్ధంతి (జనవరి 24)



అణుశక్తిని శాంతియుత ప్రయోజనాల కోసమే ఉపయోగించాలని చివరివరకు పరితపించిన వారు భారతదేశపు అణు భౌతిక శాస్త్రవేత్త హెూమి జహంగీర్ బాబా. ఈయన 1909 అక్టోబర్ 30వ తేదీన జన్మించారు. 1934లో కేంబ్రిడ్జిలో పి హెచ్ డి చేశారు. 1941-42 మధ్య భారత శాస్త్ర విజ్ఞాన సంస్థలో రీడర్‌గా పనిచేసారు. టాటా మౌలిక పరిశోధన సంస్థ, బొంబాయికి డైరెక్టర్‌గా పనిచేసారు. 1947 -48 మధ్య భారత ప్రభుత్వ అణుశక్తి శాఖకు కార్యదర్శిగా పనిచేసారు. కేవండీస్ లేబొరేటరీలో భౌతిక శాస్త్రములో డాక్టరేట్ కోసం పనిచేసారు. విశ్వాంతరాళం నుంచి వేగంగా ప్రయాణించే విశ్వ కిరణాలు భూ వాతావరణం లోకి ప్రవేశించినప్పుడు గాలి పరమాణువులను ఢీ కొంటాయి. అప్పుడు ధారాపాతంగా పడే ఎలక్ట్రాన్లులో పరమాణు కణం మేసాన్ ఉందని నిరూపించారు. ఈ మేసాన్ ద్వారా అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్షతా సిద్ధాంతానికి ప్రాయోగికమైన నిరూపణ లభించినట్లైనది. 1940లో భారత్‌కి తిరిగి వచ్చిన బాబా, బెంగళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్‌లో చేరారు. అక్కడ కాస్మిక్ రే రీసెర్చ్ యూనిట్ స్థాపించారు. 1945లో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, 1948 అటామిక్ ఎనర్జీ కమీషన్ ఆఫ్ ఇండియాను బొంబాయి లో నెలకొల్పారు. 1955లో జెనీవా, స్విజేర్లాండ్ లో 'అణుశక్తి- శాంతియుత ఉపయోగాలు' అంశం పై ఐక్యరాజ్య సమితి సమావేశానికి అధ్యక్షుడిగా బాబా ఉన్నారు. భారత మంత్రి మండలి సాంకేతిక సలహాదారుగా ఉన్న జహంగీర్ బాబా మరో శాస్త్రవేత్త విక్రం సారాబాయితో కలిసి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పెస్ రీసెర్చ్ నెలకొల్పారు. బాబా హయాంలో అప్సర, సైరస్, జర్లిన్ అనే మూడు అటామిక్ రియాక్టర్లు నిర్మించారు. వీరు పద్మభూషణ్‌తో పాటు, భారత దేశానికి, విదేశాలకు చెందిన అనేక విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. 1966 జనవరి 24న జరిగిన విమాన ప్రమాదంలో జహంగీర్ బాబా మరణించారు.

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

# జిల్లాలో ఉత్సాహంగా సాగిన సామాజిక సమతా సంకల్ప యాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డా. బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో జరిగిన సామాజిక సమతా సంకల్పం చైతన్య కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి డీఆర్వో కె. మోహన్ కుమార్, ఆర్డివో హుస్సేన్ సాహెబ్, రాష్ట్ర ఎస్సి, రెల్లి కార్పొరేషన్ల చైర్మన్లు వి. మధు సూధనరావు, భాస్కర రావులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో భాగస్వామ్యమైన సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె. రామారావు, జీవియంసి అడిషనల్ కమీషనర్ శ్రీనివాస రావు, వివిధ దళిత సంఘ నాయకులు తదితరులు. ఆయా మండల, జోన్ కేంద్రాల వద్ద, గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అధికారులు, సిబ్బంది.

## ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ విస్తరణ విశాఖపట్నంలో రెండో శాఖ ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశంలోనే అతిపెద్ద ఎస్ఎఫ్బీ, వినూత్న బ్యాంకింగ్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఏయూ ఎస్ఎఫ్బీ) తన రెండో శాఖను విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీలో ప్రారంభించింది. ఈ లాంచ్ నగరానికి తన యొక్క లక్ష్య ఆఫర్లను మరియు దక్షిణ భారతదేశం అంతటా అందుబాటు మరియు సాంకేతిక ఆధారిత ఆర్థిక సేవలను అందించడానికి నిబద్ధతను సూచిస్తుంది.

"తూర్పు తీరం యొక్క ఆభరణం" మరియు ఒక ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన విశాఖపట్నం ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యొక్క విస్తరించిన నెట్వర్కు గణనీయమైన దోహదం చేస్తుంది. షిప్పింగ్ మరియు ఉక్కు వంటి రంగాలతో పాటు తూర్పు నౌకాదళం యొక్క ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న వైవిధ్యమైన పారిశ్రామిక స్థావరంతో ఈ నగరం, సమ్మిళిత వృద్ధి కోసం అన్ని విభాగాల వినియోగదారులకు సేవలందించాలనే ఎయు ఎస్ఎఫ్బి యొక్క మిషన్తో అనుసంధానించబడింది.

కస్టమర్లకు నెలవారీ వడ్డీ చెల్లింపులను ప్రవేశపెట్టిన మొదటి బ్యాంకు ఏయూ ఎస్ఎఫ్బీ కావడం గమనార్హం. ఇది కస్టమర్ సౌలభ్యాన్ని పెంచడానికి పోటీ వడ్డీ రేట్లు మరియు పొడిగించిన బ్యాంకింగ్ సమయాలను కూడా అందిస్తుంది.

## ఈనెల 22, 23 తేదీల్లో రాష్ట్రటెన్ని కొయిట్ జూనియర్స్ జట్ల ఎంపిక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జాతీయ జూనియర్ బాల బాలికల టెన్నికోయిట్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్ల ఎంపిక ఈనెల 22, 23 తేదీల్లో జరుగుతుందని రాష్ట్ర టెన్ని కోయిట్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైడి రామారావు సత్యనారాయణ తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రం జై మహావీర్ జీ పట్టణంలో ఫిబ్రవరి 6 నుండి పది వరకు జరుగు పోటీలలో ఈ జట్లు పాల్గొంటాయి అన్నారు. 18 సంవత్సరాలు లోపు వయసున్న వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు శిక్షణ అనకాపల్లి జోన్ జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాల నందు ఈనెల 24 నుండి ఫిబ్రవరి రెండో తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీల ప్రారంభోత్సవ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామారావు ముఖ్యఅతిథిగా అనకాపల్లి శ్రీనూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ జీవీఎంసీ 81 వ వార్డు ఇంచార్జ్ రాంబాబు నూకాంబికా దేవస్థానం డైరెక్టర్ రవి వివిధ జిల్లాల కార్యదర్శి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుండి దక్షిణాఫ్రికా లో జరిగిన అంతర్జాతీయ టెన్నికొయిట్ పోటీలలో స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు తరపున లక్ష రూపాయలు క్రీడా ప్రోత్సాహకంగా నలుగురు క్రీడాకారులకు అందజేశారు. ఒక్కొక్కరికి 25వేల రూపాయలు చొప్పున చెక్కులు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జి హేమమాధురికి, విజయనగరం జిల్లాకి చెందిన రెడ్డి మౌనిక కు, తూర్పుగోదావరి జిల్లా మండపేటకు చెందిన పి జె ఎమ్ డి రామారావు కి, వి వినయ్ కుమార్ కి, రామారావు మురళీకృష్ణ , రాంబాబు ల చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగాలు పొందిన అంతర్జాతీయ క్రీడాకారులను సత్కరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో క్రీడాకారులందరూ ప్రతిభ కనబ రిచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ముఖ్య అతిథులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది

## వీసీని అభినందించిన ఏపఏ చైర్మన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సంఘం(ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకర రావు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఏయూ ఉపకుల పతిగా రెండవ పర్యాయం పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పూర్వవిద్యార్థుల సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను భవిష్యత్ కార్యాచరణలను ఆయనకు వివరించారు.

# రత్నాకర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక గవర పాలెం వీవీ రమణ రైతు భారతి హాలులో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ద్వారా మెగా రక్తదాన శిబిరం, శంకర్ ఫౌండేషన్, రాజా ఆప్టికల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాలను దాడి రత్నాకర్ ప్రారం భించారు. రక్తదాన శిబిరంలో సుమారు 600 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారా యణ, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు, టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేసి రక్తదాతలకు అభినం దనలు తెలిపారు. అలాగే పీలా గోవింద సత్యనారాయణ, పరుచూరి భాస్కరరావు, దాడి రత్నాకర్ ల సమక్షంలో నారా లోకేష్ జన్మదిన కేక్ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే ఎండ, వాన, చలి ఇలా దేనిని లెక్కచేయకుండా నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు విశేష ఆదరణ లభించిందన్నారు. ఈ శిబిరంలో సుమారు 600 మంది వరకు రక్తదానం చేయడం అంటే ఆషామాషీ కాదన్నారు. అలాగే నారా లోకేష్ యువగళం కార్యక్రమం యొక్క ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు. టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆశా కిరణం, తెలుగు ప్రజల జనవాణి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నేడు వాడ వాడలా నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే ఇక్కడ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష ఆదరణ లభించిందని ఈ శిబిరం ద్వారా సుమారు 800 మంది వరకు రక్తదానం చేసేలా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తున్నామన్నారు. అలాగే శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న వారందరికీ మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. అలాగే ప్రస్తుతం ఏపీలో ఉన్న రాక్షస పాలనను అంతమొందించడమే ధ్యేయంగా నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు అన్నివర్గాల వారి నుంచి విశేష స్పందన లభించిందన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లోకేష్ ధ్యేయం అన్నారు. మరికొద్ది రోజుల్లోనే మరలా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేస్తారన్నారన్నారు. అలాగే వచ్చే ఏడాది నారా లోకేష్ జన్మదిన వేడుకలు మరింత ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాదంశెట్టి నీలబాబు, మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, కొణతాల వెంకటరావు, పొలిమేర నాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, వేగి గోపికృష్ణ, మళ్ల శ్రీను, జనసేన నాయకులు బుదిరెడ్డి చిన్న, గెంజి సత్యారావు, పావాడ కామరాజు, గొల్లవిల్లి సూరిబాబు, నెట్టెం నాగేశ్వరరావు, మంగా ఈశ్వర్, బుదిరెడ్డి మోహన్, కోట్ని సూరిబాబు, తోపాటు బొడ్డపాటి చినరాజారావు, విల్లూరి రాము, మొల్లి రమణబాబు, సిలపరశెట్టి బాబీ, కోటిపల్లి జేజిబాబు, రేబాక మధుబాబు, వేగి దొరబాబు, కటారి దేముడు, ఇంటి త్రినాధ్, ఆళ్ల ప్రవీన్కుమార్, ఒమ్మి శ్రీను, పలకా కాసులు, కాండ్రేగుల విషు, కోటిపల్లి శ్రీను, నందవరపు కుమార్, గాజుల రాంబాబు, రేబాక ఇంద్రకుమార్, దాడి కృష్ణ, కాండ్రేగుల చందు, పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు 500 మందికి చీరల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కర్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్, పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కె కె వి ఏ నారాయణరావు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య నాయకుల సమక్షంలో నాగ జగదీశ్ 41 కేజీల కేక్ ను కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నాయకులకు కేకును తినిపించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ప్రజల అభిమానాన్ని పొందిన యువ నాయకుడని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కర్ రావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడుతూ అభివృద్ధిలో 20 ఏళ్ళు వెనక్కి పోయిందని అందుకే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు కలయికతో ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాక్షస పరిపాలన సాగిందని ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడటానికి అన్ని వర్గాల ప్రజలు ఏకమై వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా యువ నాయకుడు రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్నారని త్వరలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించడానికి యువ నాయకుడు నారా లోకేష్ ముందుంటారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నీలాబాబు కోట్ని బాలాజీ కోట్ని రామకృష్ణ దంతులూరి రాజాబాబు కాయల మురళి మల్ల గణేష్ దాడి అప్పారావు విల్లూరి రమణబాబు బుద్ద భువనేశ్వరరావు బొడ్డేడ మురళి కర్రి మల్లేశ్వరరావు దొడ్డి జగదీష్ సాలాపు నాయుడు గుడాల సత్యనారాయణ కాయల ప్రసన్న కోట్ని ఉమా బీశెట్టి హేమ శంకర్ల పద్మలత వేదుల సూర్యప్రభ కొణతాల రత్నకుమారి బొమ్మల దేవితదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకి ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు చలాది సతీష్ ఎంపిక



విజయవాడ, (విశాఖ సమాచారమ్): ఫిబ్రవరి 7 నుండి 11 వరకు వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ 2024 పోటీలు న్యూ ఢిల్లీ లోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్, కే డి జాదవ్ ఇండోర్ స్టేడియం లో జరుగనున్నాయి. ఈ అంతర్జాతీయ పోటీలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ లోని మచిలీపట్టణం కి చెందిన జాతీయ కిక్ బాక్సింగ్ గోల్డ్ మెడల్ మరియు రజిత మెడల్ విజేత చలాది సతీష్ ఎంపిక య్యారు. ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు చలాది పూర్ణచంద్ర రావు కుమారుడైన సతీష్ 2021 ఆగస్టు లో గోవా లో జరిగిన వరల్డ్ అసోసియేషన్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన పోటీలో 74 కేజ ల లైట్ కిక్ బాక్సింగ్ కేటగిరి విభాగంలో కేరళకు చెందిన ఫైటర్ అనిల్ కుమార్ పై విజయం సాధించిన రజిత పథకము, ఉత్తర్ ప్రదేశ్ కి చెందిన ఫైటర్ ఆలీ అజాజ్ ని ఓడించి బంగారు పతకాలు సాధించి జాతీయ విజేత గా నిలచాడు.

వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ కి 120 దేశాల్లో అనుబంధ విభాగాలు వుండి మన కేంద్ర ప్రభుత్వ క్రీడా యువజన మంత్రిత్వ శాఖ,మరియు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా (సాయ్ ) ల గుర్తింపు పొందింది.

సతీష్ రాష్ట్ర,జాతీయ చాంపియన్ షిప్ 2023-24 లో చూపిన స్ఫూర్తి కి సంతృప్తి చెందిన కర్ణాటక కిక్ బాక్సింగ్ అసోసియేషన్ టెక్నీకల్ కౌన్సిల్ మరియు వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఇండియాలు ఈ అంతర్జాతీయ పోటీకి సతీష్ ని ఎంపిక చేయటం జరిగిందని కర్ణాటక కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవి. సి ఒక లేఖలో ఈ విషయం సతీష్ కి తెలిపారు.

కాగా అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీకి ఎంపికైన చలాది సతీష్ మచిలీపట్టణం కి చెందినప్పటికీ అమెరికా కి చెందిన "సెంట్రిక్ సాఫ్ట్ వేర్ కంపెనీ" లో ఉద్యోగ రీత్యా బెంగళూరు లో వుంటూ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎయిట్ లింబ్స్ అండ్ ఫిట్నెస్ సెంటర్ కి చెందిన మాస్టర్స్ వినోద్ రెడ్డి, పునీత్ రెడ్డిల నేతృత్వంలో అద్భుత మైన శిక్షణ పొందుతున్నారు.వారిచ్చిన అమూల్యమైన శిక్షణ, మెళుకువలనే అనుభవమున్న వృత్తి క్రీడాకారులపై తలపడి జూనియర్ అయిన తాను జాతీయ చాంపియన్ గా విజయం సాధించేందుకు తోడ్పాడ్డాయని,అలాగే వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానంలో ప్రస్తుతం విజయవాడలో వుంటూ ప్రముఖ కిక్ బాక్సింగ్ కోచ్ మాస్టర్ హేమంత రెడ్డి వద్ద అంతర్జాతీయ స్థాయి శిక్షణ పొందుతున్నట్లు సతీష్ తెలిపారు. ఈ అంతర్జాతీయ పోటీలో తన ప్రతిభ చూపి విజయం సాధించి స్వంత రాష్ట్రము ఆంధ్రప్రదేశ్ కి ,అలాగే తాను శిక్షణ పొందుతున్న కర్ణాటకకు, తనకోచ్ లకు పేరు ప్రాఖ్యాతులు తెచ్చేందుకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్న సతీష్ ధృడ నిశ్చయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన రీతిలో ప్రోత్సాహించాలని పలువురు వివిధ క్రీడలకి చెందిన క్రీకారులు, క్రీడాభిమానులు కోరుతున్నారు.

## శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కంచరపాలెం మెట్టు వద్ద ఉన్న శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె.కె.రాజు గారులి ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,55వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ,వార్డు అద్యక్షులు కె.పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు,ఆడారి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు గంగా మహేష్,వసంతల అప్పారావు,నమ్మి నాగేశ్వరవు,కర్రి రామా రెడ్డి,షేక్ బాబ్జి,వై.సిందార్థ రాజు, మధు, రమణమ్మ,సొండి సురేష్,ఆళ్ల గోపి,జామి దాసు,శివ ప్రసాద్, బద్రి, జోయ్, ఎస్వీఎం రెడ్డి, లక్ష్మీ, అనురాధ, సంతోష్, సూరిబాబు, వెంకటేష్, శ్రీకాంత్, ధర్మేంద్రరెడ్డి, దివాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకర్, రాంబాబు,కనకరాజు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితాలో పేరు సరిచూసుకోండి : డిప్యూటీ కలెక్టర్ అఖిల



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం ఉదయం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎస్.ఎస్.ఆర్-2024 తుది ఓటర్ల జాబితాను సోమవారం తహసిల్దార్ సీతమ్మధార కార్యాలయం నందు 23-విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం సంభందించి ఈఆర్.ఓ అఖిల విడుదల చేసారు.. గత ముసాయిదా వాటర్ జాబితాతో పోల్చితే ఓటర్లు సంఖ్య 23- విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం లో స్వల్పంగా పెరిగింది. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితాను బి.ఎల్ ఓలకు మరియు గుర్తింపు పొందిన జాతీయ/రాష్ట్రీయ రాజకీయ పార్టీల వారికి అందజేసారు. 23- విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం లో పురుషులు: 1,35,664 స్త్రీలు: 1,39,664, ఇతరులు: 18 మొత్తం: 2,74,760 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులకంటే మహిళ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఈ కార్యక్రమం నకు ఆనంద కుమార్, తాహసిల్దార్, త్రినాద్ ఉప తహసిల్దార్ మరియు జి.వి.యం.సి AEROs అధికారులు హాజరయ్యారు.

## వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో లో జనసేన పార్టీ చేరిన యువకులు, మహిళా నేతలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం జనసేన పార్టీ నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ, వైసీపీ పార్టీకి చెంది, సచివాలయ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సురుపల్లి శ్రావణి, మరియు కోలా సుధారాణి జనసేన పార్టీ లో చేరారు. అదేవిధంగా నార్త్ నియోజక వర్గ పరిధిలో వివిధ వార్డ్ ల నుంచి యువకులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు .మత్స్యకార సంఘం యువ నాయకుడు కోనాడ ప్రదీప్, పెద్దింటి హరీష్ తో పాటు పలువురు యువకులకు కండువా వేసి స్వాగతం పలికారు. జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల పై మక్కువతో పార్టీ లో చేరమని అన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా ప్రతిఫలం వుంటుందని తెలిపారు. కార్యక్రమంలో దవల ఫణి, అడ్డాల సురేష్ సాయి నాయుడు అనిల్ జగదీష్ మోహిత్ తో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## పెదపల్లిలో దీపాల కాంతులలో విరాజిల్లిన శ్రీరాముడు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో రామ జ్యోతిని వెలిగించాలని దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు యలమంచిలి మున్సిపాలిటీకి చెందిన పెదపల్లి గ్రామంలో గల రామాలయం వద్ద స్థానిక పెద్దలు,యువకులంతా శ్రీరాముని చిత్రాన్ని గీసి ఆ చిత్రాన్ని రంగులతో అలంకరించిననంతరం దీపాలంకరణ చేశారు. ఈ దీపాలంకరణంలో శ్రీరాముని రూపం దేదీప్యమానంగా విరాజిల్లింది.శ్రీ రామ భక్తులంతా తరలివచ్చి దీపాలంకరణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ రామ...జయ రామ...జయ జయ రామ అంటూ రామనామం స్వరపంజరంగా స్మరించారు.దీనితో ఒక్కసారిగా ఆ చుట్టుప్రక్కల ఉన్న ప్రకృతి కూడా భక్తులతో పాటుగా రామనామ జపము చేసినట్లయిందని బొద్దపు అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో బొద్దపు రాంబాబు, బొద్దపు అశోక్,గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డు కోసం దరఖాస్తు చేసుకోండి



ప్రతి ఏటా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్, సేవారత్న అవార్డులు ప్రధానం చేస్తున్నారని, 2024 సంవత్సరానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని బిఎస్ఏ తెలంగాణ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ బాదే వెంకటేశం కోరారు. ఎంపికైన వారికి ఫిబ్ర వరి 11వ తేదీన తిరుపతిలో జరిగే జాతీయ స్థాయి కాన్ఫరెన్స్లో అందజేయనున్నట్టు తెలిపారు. సామాజిక ఉద్యమకారులు, సంఘసేవకులు, కవులు, రచయితలు, గాయకులు అర్హులన్నారు. ఆసక్తి, అర్హులైన వారు 900 433586 నెంబర్కు ఫోన్ చేయాలని, నింపిన దరాఖస్తును అల్లూరు, 18 వ డివిజన్, 8వ కాలనీ, రామగుండం పంపించాలన్నారు.

## వినూత్న ఇటాలియన్ డిజైన్లను ఆవిష్కరిస్తోన్న లెక్కో క్యూసినా!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో వినూత్న మైన ఇటాలియన్ లక్జోరియస్ మాడ్యులర్ కిచెన్స్ అండ్ వార్డురోబ్స్ డిజైన్లను లెక్కో క్యూసినా బిజినెస్ హెడ్ త్రిశూల్ దేవాంగ మంగళవారం రామాటాకీస్ వద్ద గల కంపెనీ షో రూంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహోన్నత మైన ఇటాలియన్-ప్రేరేపిత మాడ్యులర్ కిచెన్లు మరియు వార్డ్రోబ్ సంస్థ లెక్కో క్యూసినా విశాఖపట్నంలో వైభవంగా ప్రవేశించడానికి సిద్ధమవుతున్నందున మీ నివాస ప్రాంగణా లను అసాధారణంగా మార్చడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇది అద్వితీయమైన చక్కదనం మరియు ఆవిష్కరణల కలయికను పరిచయం చేస్తుందన్నారు. ఈ షోరూమ్ 48-14-115/2, 1వ అంతస్తు లక్ష్మీస్ రాయల్ ప్లాజా, రామా టాకీస్ రోడ్, బాటా షోరూమ్ పక్కన ఉన్న తమ కంపెనీ షోరూంలో ప్రత్యేకమైన సౌందర్య ఆకర్షణను సంపూర్ణంగా పూర్తి చేసే అసాధారణమైన డిజైన్లను ప్రదర్శిస్తున్నా మన్నారు. ఇవి విప్లవాత్మక మైనటువంటి విభిన్న సౌందర్యం మరియు స్థల అవసరాలను తీర్చగల విభిన్న శ్రేణి ఎంపికలన్నారు. భారతీయ గృహాలకు అత్యుత్తమ ఇటాలియన్ డిజైన్ కాన్సెప్టను తీసుకు రావాలనే కల నుండి లెక్కో క్యూసినా పుట్టిందన్నారు. నాణ్యత లేదా స్థోమత విషయంలో రాజీ పడకుండా, అత్యంత సున్నితమైన డిజైన్లను అందరికీ అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. తమ డిజైన్లు చూడటానికి ఆకర్షణీయంగా ఉండటం మాత్రమే కాకుండా, ఆచరణాత్మకంగా ప్రాంగణాలను కాలపరీక్షకు నిలబడే కళాకృతులుగా మారుస్తా యన్నారు. కలెక్షన్ల నాణ్యత జర్మన్ ఇంజనీరింగ్ ద్వారా హామీ ఇవ్వ బడుతుందన్నారు. 3 బెడ్రూం, 2 బెడ్రూం, సింగిల్ బెడ్రూమ్ గృహాల కోసం ఎంపిక చేసిన కాంబోలతో జీవన అనుభవాన్ని మెరుగు పరుస్తాయన్నారు. ప్రాంగణాలను హాయిగా మరియు స్టైలిష్ హెవెన్గా మార్చడానికి రూపొందించ బడ్డాయన్నారు. వంటగది నుండి విశాలమైన వార్డ్ రోబ్, సౌకర్యవంతమైన బెడ్, టీవీ యూనిట్ మరియు సౌకర్యవంతమైన షూ రాక్ వరకు తమ కలను సాకారం చేసుకోవడానికి అవసరమైన ప్రతిదీ ఒకే పైకప్పు క్రింద ఇక్కడ లభిస్తుందన్నారు. సమీప భవిష్యత్తులో, లెక్కో క్యుసినా భారతదేశంలోని ప్రతి సందు మరియు మూల అంతటా దాని సున్నితమైన ఇటాలియన్-ప్రేరేపిత డిజైన్లను వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. 2025 నాటికి, ప్రతి భారతీయ కుటుంబానికి అసాధారణ మైన డిజైన్ యొక్క ఆనందాన్ని అందిస్తూ, దేశం అంతటా కార్యకలాపాలను నిర్వహించాలనేది మా ఆకాంక్షన్నారు. ఆసక్తి గల వినియోగదారులు www.leccocucina.com లో వివిధ ఆఫర్లను కోసం అన్వేషించాలన్నారు.

# ప్రజలకు రక్ష-జగనన్న ఆరోగ్య సురక్ష





యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు యలమంచిలి వైస్ ఎంపీపీ రాజాన శేషు తెలిపారు. మంగళవారం నాడు మండలంలో పురుషోత్తపురం గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఓ అప్పలనాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ శేషు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డి వల్లే ఇది సాధ్యమైందని, గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడిగా రెండు అడుగులు ముందుకు వేసి ఆరోగ్యశ్రీని పటిష్టం చేశారని,3256 వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. తాజాగా ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిపట్లు తెలిపారు.అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి వైద్యుల సూచనల మేరకు వైద్య కిట్లను వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిబ్బంది దేవిశ్రీ ప్రసాద్, వైద్యసచివాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు మజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 4,04,031 మందికి వైఎస్ఆర్ ఆసరా



విజయనగరం: వైఎస్ఆర్ ఆసరా పథకంలో భాగంగా జిల్లాలోని 4,04,031 మంది డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి రూ.252.31 కోట్లు జమ చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో, నాల్గవ విడత క్రింద జిల్లాలోని 36,507 సంఘాలకు ఈ మేరకు నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అనంతరం, ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును మహిళా సంఘాల సభ్యులకు కలెక్టరేట్ విసి హాలులో అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎంఎల్‌సి డాక్టర్ పి.సురేష్‌బాబు, ఎంఎల్ఏలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు పాల్గొన్నారు.

**ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**

ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నీ వడ్డీ తదితర సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న సొమ్ముతో స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించి, ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలు కృషి చేయాలని డిఆర్‌డిఏ పిడి కల్యాణ చక్రవర్తి కోరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు మూడు విడతలుగా వైఎస్ఆర్ ఆసరా చెల్లించడం జరిగిందని, ప్రస్తుతం నాలుగో విడత నిధులను ముఖ్యమంత్రి విడుదల చేశారని చెప్పారు. మూడు విడతలుగా కలిపి సుమారు రూ.754.13 కోట్లను ఇప్పటివరకు పొదుపు మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. నాలుగో విడత క్రింద మరో రూ.252.31 కోట్లను ఈ రోజు సిఎం విడుదల చేశారని చెప్పారు. అన్ని మండలాల్లో వైఎస్ఆర్ ఆసరా ఉత్సవాలను నిర్వహించి, ఈ నిధులను జమ చేయడం జరుగుతుందని పిడి తెలిపారు.

**ఆసరా ఆదుకుంది : అరుణ, చిల్లపేట**

వైఎస్ఆర్ ఆసరా పథకం మా కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుంది. ఆర్థికంగా మేము అభివృద్ధి చెందడానికి దోహదపడింది. ఆసరా నిధులతో నేను ఆవును కొనుక్కొని పాల వ్యాపారం ప్రారంభించాను. ఇప్పుడు ఈ వ్యాపారం ఎంతగానో వృద్ధి చెందింది. అన్నమాట ప్రకారం డబ్బులు చెల్లించిన జగనన్నకు ధన్యవాదాలు.

**స్వయం ఉపాధికి దోహదం : వెంకటలక్ష్మి, చిల్లపేట**

వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద నాకు ఇప్పటివరకు రూ.48వేలు అందింది. ఆ డబ్బుతో మా ఊరిలోనే కిరాణా షాపు పెట్టాను. ఇప్పుడు ఆ కిరాణా షాపే మా కుటుంబానికి జీవనాధారం అయ్యింది. ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు.

**మరికొందరికి ఉపాధి కల్పించాం : పద్మావతి, చిల్లపేట**

ఆసరా పథకం క్రింద నాకు రూ.54వేలు అందింది. ఈ డబ్బులతో కుట్టుమిషన్లు కొని, సెంటర్ నడుపుతున్నాను. దీనివల్ల నాకే కాకుండా మరో నలుగురికి ఉపాధి దొరికింది. ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడింది. ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు.

**పేద కుటుంబాకు ఆసరా : వెంకట సత్యవతి, ఎస్.కోట**

వైఎస్ఆర్ ఆసరా పథకం ఎన్నో పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచింది. ఈ డబ్బు కుటుంబ అవసరాలను తీర్చడమే కాకుండా, పిల్లలను బాగా చదివించుకోవడానికి, స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి ఒక అవకాశాన్ని ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతులుగా రుణమాఫీ డబ్బు విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి ధన్యవాదాలు.

## ఇంటింటికి వెళ్లి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన కె కె రాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 45వ వార్డులో శివశక్తి నగర్,రజక కోలనిలో లబ్దిదారులకు మంగళవారం ఇళ్ల పట్టాలను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కంపా హనుక్ ఆధ్వర్యంలో పంపిణీ చెసారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె కె రాజు గారు పాల్గొని అయన చేతుల మీదగా లబ్దిదారులకు అందజేసారు.స్వర్గీయ డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వాంబే పథకంలో ఇళ్లు మంజూరు చేసినప్పటికీ తరువాత పాలకుల నిర్లక్ష్యం కారణంగా లబ్దిదారులు పట్టాలు పొందలేకపోయారు ఈ లబ్దిదారులకు నేడు నేరుగా ఇంటింటికి వెళ్లి కె కె రాజు గారు చేతులు మీదుగా పట్టాలు అందజేశారు.

ఈసందర్భంగా కె కె రాజు గారు మాట్లాడుతూ ప్రజలకు విద్య ఉపాధి ఆరోగ్యం చేరువ చేసే విధంగా అహర్నిశలు శ్రమించిన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇల్లు లేని ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించడంతోపాటుగా లబ్దిదారులకు శాశ్వత భూ హక్కు కలిగే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీతమ్మధార ఎమ్మార్వో ఆనంద్ కుమార్, R.I. ఇబ్రహీం,45వార్డ్ అధ్యక్షుడు పైడిరమణ,హరి పట్నాయక్,బాబురావు, వై.రాజు, సన్నీ,నాయుడు,దుర్గ, నాయుడు, గణపతి, కోడూరి సత్యనారాయణ,నరసింగ్, రాంబాబు, వెంకట్రావు, అప్పారావు,కె చిన్న, ఎం. సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## 25న ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్లాష్‌మాబ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 25వ తేదీన ఫ్లాష్‌మాబ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.హేమంత్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఇంజనీరింగ్ కళాశాల ఓఎస్‌డి ఆచార్య లక్ష్మీనారాయణ, చీఫ్ వార్డెన్ ఆచార్య చిట్టిబాబు, ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విభాగాధిపతి ఆచార్య ఎస్.ప్రజ్ఞలతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం 3.30 గంటలకు ఇంజనీరింగ్ కళాశాల బాస్కెట్‌బాల్ మైదానంలో దీనిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏయూ యునైటెడ్ క్లబ్ అద్యక్షుడు హేమంత్ తదితరులు పాల్గొన్నారు. అందరూ సమానమే అనే నినాదంతో ఒక సామాజిక సందేశాన్ని చాటే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహకులు చేపడుతున్నారు.

## 42 రోజులు పోరాటంతో డిమాండ్లను సాధించారు : సిఐటియూ



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): తమ డిమాండ్ల సాధన కోసం 42 రోజులుగా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల సమ్మె ముగిసింది. సోమవారం రాత్రి ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలవంతం కావడంతో సమ్మె ముగిసినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు మండల తాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు, ఆయాలు విజయ చిహ్నం చూపిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీలు 42 రోజులు పోరాటంతో ఎట్టకేలకు ప్రభుత్వం అంగన్వాడీ నాయకులతో జరిపిన సఫలం అయ్యాయని, 11 డిమాండ్లలో, పది డిమాండ్లకు ప్రభుత్వం యూనియన్ నాయకులు మధ్య చర్చలు జరిగి ఒప్పుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

**34,944 సంఘాలకు రూ.273.56 కోట్లు వైయస్సార్ ఆసరా**

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని 34,944 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3,63,479 మంది మహిళలకు రూ.273 కోట్ల 56 లక్షలు వైయస్సార్ ఆసరా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మహిళా సంఘాల వారికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసి వారికి జీవనోపాధి కొనసాగే విధంగా ఉండేందుకు వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గత నాలుగు విడతలుగా 34,944 సంఘాలకు రూ.1092.94 కోట్లను అందించినట్లు చెప్పారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనంతపురం జిల్లా ఉరవకొండ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభను అందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో వైస్ జడ్పీపి బి.వరాహ సత్యవతి, డిఆర్‌డిఏ పథక సంచాలకులు శచీదేవి, ఏపీడి డైజీ, మెప్మా పథక సంచాలకులు సరోజిని, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2.59 లక్షల మందికి రూ.177.52 కోట్ల ఆసరా




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా విశాఖపట్నం జిల్లా నుంచి 2,59,231 మంది మహిళలు రూ.177.52 కోట్ల మేర ఆర్థిక లబ్ధి పొందారు. వరుసగా నాలుగో ఏడాదికి సంబంధించిన నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ వేదికగా జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ ద్వారా జమ చేశారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలులో నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఇతర అధికారులు భాగస్వామ్యమయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ. 177.52 కోట్ల మొత్తాన్ని చెక్కు రూపంలో జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ శోభారాణి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె. రాజుల చేతుల మీదుగా అందజేశారు.

కార్యక్రమంలో భాగంగా శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టినా ఆ పథకం మహిళలకే చెందేలా అమలు చేయడం హర్షనీయమన్నారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూతతో పాటు గృహాలను కూడా మహిళల పేరునే మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇటువంటి కార్యక్రమాలు అమలు చేయడం వలన సమాజంలో మహిళలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మధ్య తరగతికి ఆర్థిక ఆసరా**

వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మధ్య తరగతి మహిళలకు ఆర్థిక భరోసా అందుతోంది. మా గ్రూపులో సభ్యులందరం ఉపయోగపడే పనులు చేసుకుంటూ కుటుంబ పోషణకు చేయూత అందిస్తున్నాం. ప్రస్తుతం విడుదల చేసిన నాలుగో విడత నగదు పంపిణీతో మా గ్రూపు సభ్యులందరం వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటాం .

**- మీసాల లక్ష్మి, ఆనందపురం**

**ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదం**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైఎస్సార్ ఆసరా పథకం దోహదపడుతుంది. మా గ్రూపు సభ్యులకు ఇప్పటి వరకు సుమారు రూ.4 లక్షల వరకు లబ్ధి చేకూరింది. గ్రూపులో సభ్యులు ఎక్కువగా వస్త్ర వ్యాపారం, పూల వ్యాపారం, కాయగూరల వ్యాపారం చేస్తున్నారు. వైఎస్సార్ ఆసరా నగదుతో ఆర్థిక భరోసా అందుతోంది.

**-గండవరపు పార్వతి, భీమిలి**

కార్యక్రమంలో నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె. రాజు, నగరాల కార్పొరేషన్ ఛైర్పర్సన్ పిల్లా సుజాత, కార్పొరేటర్లు, డీఆర్డీఏ పీడీ శోభారాణి, ఇతర అధికారులు, పలువురు మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధరలకు మాత్రమే విక్రయించాలని డీజీ ఆదేశాలు



**హైదరాబాద్:** డ్రగ్స్ మాఫియా రెచ్చిపోతున్న వేళ తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ డిజి కమల్ హాసన్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం విధించిన రేట్లకు మాత్రమే మెడికల్ షాపులు మందులు విక్రయించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన మందులు సరఫరా అయ్యేలా చూడటం డ్రగ్ కంట్రోల్ అధికారులగా అది తమ బాధ్యత అని చెప్పారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్‌ను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల నుండి నకిలీ మందుల పై నిఘా పెంచామని తెలిపారు. గడిచిన 6 నెలల్లో నకిలీ మెడిసిన్ ఇంజక్షన్స్ సీజ్ చేసామన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో నకిలీ మందులను తయారు చేసి హైదరాబాద్‌లో అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. ఉత్తర ఖాండ్, హిమాచలప్రదేశ్ కేంద్రంగా నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు.

అలా ఇతర రాష్ట్రాల నుండి కొరియర్, ఎజెంట్ల ద్వారా హైదరాబాదకు దిగుమతి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో 42 వేల మందులు షాప్‌లు ఉన్నట్లు తెలిపారు. నకిలీ మందులను తక్కువ ధరలకు విక్రయిస్తున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులపై నిఘా పెంచామన్నారు. గడిచిన ఆరు నెలల నుంచి మంచి ఫలితాలొస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్డు రవాణా ద్వారా కొరియర్ చేస్తున్న ముఠాలను పట్టుకున్నామన్నారు. వారిని విచారిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో వచ్చే నకిలీ మందులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. డ్రగ్ కంట్రోల్‌కి సంబంధించి ఒక వెబ్ సైట్ రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు నకిలీ మందులు గుర్తించి తమకు సమాచారం అందించాలని కోరారు. తక్కువ ధరలకు మందులు ఇస్తున్నారని డిస్కౌంట్ల పేరుతో మోసపోకండని సూచించారు. ఎలాంటి సమాచారం ఉన్నా వెబ్ సైట్ లోని టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.

# రహదారి భద్రతపై అవగాహన తెలియజేస్తున్న రవాణా శాఖ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** చిట్టివలస పెట్రోల్ బంకులో నిర్వహించిన రహదారి భద్రతపై అవగాహన సదస్సును మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాలాజీరావు,రాజారావు భీమిలి కనకదుర్గ మ్యాక్సీ క్యాబ్ ఓనర్స్ వర్కర్స్ యూనియన్ సంఘం ప్రెసిడెంట్ జి. సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపకూడదని తప్పనిసరిగా సీటుబెల్ట్ ధరించాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని అతివేగంతో వాహనం నడపకూడదుని ఇతర రోడ్డు వినియోగదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా సభకు హాజరైన డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భీమిలి తగరపువలస చిట్టివలస పరిసర ప్రాంతాలకు చెందిన డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రొడక్షన్ నెంబర్ 1, గంగపట్నం చిత్రం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సుబ్బు మరియు ఐశ్వర్య రాజేష్ హీరో హీరోయిన్లుగా, శివశంకర్ ప్రొడక్షన్స్ ప్రతాపంపై, శ్రీనివాస్ బెల్లాన దర్శ కత్వంలో, సిద్దు నిర్మాతగా, ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్రం. గంగపట్నం..

ఉమామహేశ్వర స్వామి ఆలయం( గాజువాక) లో, పూజా కార్యక్రమాలు నిర్వహించి , సినిమాని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన, ఎస్ బి టి హోటల్ అధినేత. రఫీ గారి మీదుగా మీదుగా, హీరో సుబ్బు పై, తొలి క్లబ్ కొట్టి, మొదటి షార్ట్ ప్రారంభించారు. సినీ నటులు బాబుదేవ్, ఓ సన్నివేశానికి, గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, యాక్షన్ సస్పెన్స్ థ్రిల్లర్ గా, చిత్రాన్ని చిత్రీకరిస్తున్నామని, ఈ చిత్రములోని, కదా- డైలాగ్స్ -పాటలు- దర్శకులు మరియు రైటర్ అయిన, సంతోష్ బెల్లాన, అందించి పర్యవేక్షిస్తున్నారని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వీలైతే ప్రేమిద్దాం ఫ్రేమ్, తులసీరామ్,,, నువ్వంటే పిచ్చే ఫేమ్, చంద్రశేఖర్, వాడెవడు- సినిమా- ఫేమ్- హర్షిత, సినీ ప్యాడింగ్ ఆర్టిస్ట్ శాంతి, తదితరులతోపాటు, అధిక సంఖ్యలో నగర సినీ నటీనటులు, సాంకేతిక నిపుణులు, డబ్బింగ్ కళాకారులు పాల్గొని ఈ సినిమా తప్పకుండా సక్సెస్ సాధిస్తుందని తమ తమ అభిప్రాయాలను సభాముఖంగా తెలియజేశారు.

# ఓటు హక్కు ప్రాధాన్యత అంశం పై వ్యాసరచనపోటీలు




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఈనెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఓటుహక్కు ప్రాధాన్యత అనే అంశంపై మండలస్థాయిలో వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, మండల రెవెన్యూ అధికారి అంబేద్కర్, మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ ఆదేశాలమేరకు ఈ పోటీలను నిర్వహించారు. హెచ్.ఎమ్. రాణీలలిత పర్యవేక్షణ లో వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలవిద్యా శాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ ఈ పోటీలను నిర్వాహకులుగా తెలుగు ఉపాధ్యా యులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటుహక్కు ప్రాధాన్యత ను ప్రతీ పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, దృఢమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పడానికి ఎటువంటి నాయకులను ఎన్నుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు ఊహించని రీతిలో విశేషమైన స్పందన లభించిందన్నారు. ముఖ్యంగా దేశానికి పనికివచ్చే నాయకుడుని ఎన్నుకోవడానికి ఓటుహక్కు ఒక వజ్రాయుధంగా ఉపయోగపడుతుందన్నారు. తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్దదేశాలలో భారత్ ఒకటని, ఐదేళ్ళకు ఒకసారి ప్రభుత్వాన్ని శాసించే శక్తిమంతుడు ఓటరు అని, అంతటి విలువైనదికావడంతో ప్రతీపౌరుడూ ఓటు హక్కు వినియోగం తప్పనిసరి అని భావించాలన్నారు. ఓటును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బాగుంటుందని అన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యత పై విద్యార్థులు ఆయాగ్రామాలలో నిరక్షరాస్యులను చైతన్య వంతులుగా చేయవలసిన అవసరం ఉందని, దశ దిశ మార్చగలిగే శక్తి విద్యార్థులు పై ఉందని పేర్కొన్నారు. ఈపోటీలలో వ్యాసరచనకు ప్రథమ ద్వితీయస్థానాలలో పెద బోదుగల్లం హైస్కూలు విద్యార్థిని షేక్ సిరాజ్ నిషా, స్థానిక హైస్కూలు విద్యార్థి నరసింహాచార్యులు , వక్తృత్వం పోటీలలో స్థానిక హైస్కూలు విద్యార్థులు షర్మిళ, నరసింహాచార్యులు నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డి.టి. తాతాచారి, సీనియర్ అసిస్టెంట్ బంగారుపాప, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, టి.వి.రమణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## బిటీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 80 వ వార్డులో సుంకరమెట్ట జంక్షన్ నుండి వైజాగ్ రోడ్డు జంక్షన్ వరకు నూతనంగా వేస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. అక్కడున్న స్థానికులు రోడ్డు వేయడం చాలా ఆనందంగా ఉంది అలానే రోడ్డుతో పాటు కాలువలు కూడా కట్టవలసిందిగా కోరడం జరిగింది. కావున కమిషనర్ , మేయర్ మాకు కాలవలు కట్టడానికి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డి ఈ వేణుగోపాల్ వర్క్ ఇన్స్పెక్టర్ పీలా శ్యామ మరియు మహిళలు పాల్గొనడం జరిగినది.


సంవత్సరీకం



మా తండ్రి గారయిన కీ|| శే|| డా|| పొన్నాడ హనుమంతరావు (అడ్వకేట్) గారి
సంవత్సరీకం **ది. 24-01-2024** న జరుపబడును.

**సమయం:**
12.30 PM - 03.30 PM

**కార్యక్రమం:**
- అన్న సమారాధన,
- "జ్ఞాన గుణవంతా... జయ హనుమంతా... పొన్నాడ జీవన ప్రస్థానం" పుస్తకావిష్కరణ,
- కాంస్య విగ్రహావిష్కరణ

రాజోలు లో మా స్వగృహమయిన **గాంధీహౌస్, పొన్నాడ బిల్డింగ్స్ (మెయిన్ రోడ్)**
నందు జరుగును కావున తెలియపరచడమైనది.

ఇట్లు

కుమారులు కోడళ్ళు
**పొన్నాడ సూర్య ప్రకాష్, ఉషశ్రీ**
Mobile: 9393348484
**పొన్నాడ సూర్యా రావు, లలిత సుధా రాణి**
Mobile: 9848026128

కుమార్తెలు అల్లుళ్ళు
**తణుకు తులసి అన్నపూర్ణ, రాధాకృష్ణ**
**అయ్యగారి లక్ష్మీ కాంత ప్రియదర్శిని, రామ కళ్యాణ్**


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676